

నవతెలంగాణ

హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

1

శనివారం 25 ఫిబ్రవరి 2023





అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-మహబూబాబాద్

అథ్లెటిక్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గం ఎన్నిక శుక్రవారం మానుకోట గౌతమి కళాశాలలో జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, ప్రధాన కార్యదర్శిగా అంతర్జాతీయ క్రీడాకారిణి భాష నాగమణి, ఉపాధ్యక్షులుగా జిన్నా రెడ్డి వెంకటేశ్వర్లు, కే కిషోర్‌కుమార్, శోభన్‌బాబు, ఎల్ రవి, సంయుక్త కార్యదర్శిగా దాక్షాయ నాయక్, వీరన్న, నాగమణి, మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా సుదర్శన్, భద్రయ్య, పార్వతి రెడ్డి, సురేష్ ఎన్నికయ్యారు. ఎన్నికల రాష్ట్ర పరిశీలకులుగా మహేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి కైలాష్, న్యాయవాది సందకష్ణ వ్యవహరించారు.

కేటీపీపీలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో శుక్రవారం విద్యుత్ ఉద్యోగుల వేతన 2022 సవరణ బిల్లు కొరకై శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 12 ఉద్యోగ సంఘాలు ఏకమై నిరసన కార్యక్రమం చేపట్టారు. 2022 ఏప్రిల్ నుండి పీఆర్సీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు చేయకపోవడం విడ్డూరమన్నారు. మేనేజ్మెంట్ మీద నమ్మకంతో ఉద్యోగులందరూ ఓపికతో ఉన్నారన్నారు. మేనేజ్మెంట్ త్వరగా పిఆర్సి ప్రకటించాలని కోరారు. లేదంటే జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ప్రీతి ఘటనతో...

మెడికల్ కాలేజీల్లో ఏం జరుగుతోందన్న అనుమానం



- 'సార్' కల్చర్‌ను నియంత్రించాల్సింది ఎవరు ?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యాయత్నంతో మెడికల్ కాలేజీల్లో ఏం జరుగుతుందోనన్న చర్చకు దారితీసింది. మెడికల్ కాలేజీల్లో ర్యాగింగ్ శృతి మించిన సందర్భాల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సందర్భాలున్నాయి. కాగా, వేధింపుల వల్ల ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు వరంగల్ పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చి ర్యాగింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి సీనియర్ మెడికో సైఫ్‌ను అరెస్ట్ చేశారు. అయితే ఈ ఘటన ర్యాగింగ్ కిందకు వస్తుందా.. లేదా..? అన్న విషయంలో సందేహాలున్నాయి. మెడికల్ కాలేజీల్లో ప్రీతిలా అందరూ ప్రశ్నించి, ఫిర్యాదు చేసే విద్యార్థులుండరు. ప్రీతి ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. పోలీసు శాఖలో పనిచేసే తండ్రి నరేందర్‌కు విషయం చెప్పినా సకాలంలో చర్యలు తీసుకోలేకపోవడం వల్లే తట్టుకోలేక ప్రీతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఉంటుందని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ నియంత్రణకు, ఇలాంటి వేధింపులను నియంత్రించాల్సింది ఎవ్వరు.. 'సార్' కల్చర్ మార్చాల్సిందెవ్వరూ.. అన్న చర్చ ఇప్పుడు సర్వత్రా జరుగుతుంది.

మెడికల్ కాలేజీల్లో, హాస్టల్లో సీనియర్లు, జూనియర్లను ఆటబొమ్మలుగా పరిగణిస్తూ ఇష్టమొచ్చినట్టు వేళాపాళా లేకుండా వేధించడం పరిపాటిగా మారింది. జూనియర్ విద్యార్థులను, సీనియర్లు మద్యం తీసుకురమ్మని అర్ధరాత్రి వేళలో కూడా పంపుతుండటం తట్టుకోలేకపోతున్నారు. విపరీత చేష్టలతో జూనియర్ల ఆత్మగౌరవాన్ని కించపరిస్తున్న సందర్భాలూ ఉన్నాయి. అంతేకాదు, మెడికల్ కాలేజీల్లో జూనియర్లు ఎవరైనా సీనియర్లను 'సార్' అని సంబోధించాల్సిందే. లేదంటే పనిష్మెంట్ తప్పదు. దాంతో జూనియర్లు సీనియర్లు చెప్పిన పనులన్నీ చేస్తూ నెట్టుకురావడం పరిపాటిగా మారింది.

నియంత్రించాల్సింది ఎవరు..?

ప్రతి మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ చేయొద్దని, చేస్తే విధించే కఠిన శిక్షల గురించి పోస్టర్లు అతికించి ఉంటాయి. కాని వీటిని సీనియర్లు ఎవరూ పట్టించుకోరు. ప్రతి మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ జరుగుతూనే ఉంటుంది. ప్రతి కాలేజీలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఉన్నా అది అస్సలు పనిచేయదు. మొక్కుబడిగా, కాగితాలకే ఈ కమిటీ పరిమితం. క్యాంపస్‌లో ఏదైనా సంఘటన జరిగితే తప్పా ర్యాగింగ్ జరుగుతుందన్న విషయం బయటకు పొక్కదు. అలాంటి తీవ్ర ఒత్తిడిలో జూనియర్లు విద్యనభ్యసించాల్సిన దుస్థితి మెడికల్ కాలేజీల్లో నెలకొంది. దీన్ని నియంత్రించాల్సిన మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు ఎవరికీ ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

ఎంజీఎంను సీపీ సందర్శన

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిని వరంగల్ పోలీస్ కమిషనర్(సీపీ) ఏవీ రంగనాథ్ శుక్రవారం సందర్శించారు. బుధవారం కాకతీయ మెడికల్ కళాశాల పీజీ మొదటి సంవత్సరం విద్యార్థిని ధరావత్ ప్రీతి ఆత్మహత్యాయత్నం కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సష్టించిన విషయం విధితమే. ఈ కేసు దర్యాప్తులో భాగంగా వరంగల్ సీపీ ప్రత్యక్షంగా ఎంజీకు వచ్చి ఆస్పత్రిలో మెడికోలతో మాట్లాడారు. సీనియర్ మెడికో సైఫ్‌కు సంబంధించిన వ్యవహార శైలి, ఇతర డాక్టర్లతో ఉండే పద్దతులపై ఆరా తీశారు. సంచలనం సష్టించిన ఈ కేసు విషయంలో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ పీజీ అనస్తీషియా వైద్యుడు సైఫ్‌ను శుక్రవారం మట్టెవాడ పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న సైఫ్ ఉపయోగించిన చరవాణిని వరంగల్ రెవెన్యూ అధికారులు సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు.

సైఫ్‌కు మద్దతుగా మెడికోలు ధర్నా

అనస్తీషియా విభాగం పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న ధరావత్ ప్రీతి ఆత్మహత్యయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పీజీ సీనియర్ వైద్యుడు సైఫ్‌కు ఇతర మెడికోలు బాసటగా నిలిచారు. ఆత్మహత్యాయత్నం కేసును ఒకే కోణంలో చూస్తూ సీనియర్ పీజీ వైద్యుడిని దోషిగా నిర్ధారించడం అత్యంత దారుణమని అన్నారు. నిజ నిర్ధారణ చేసి పూర్తి విచారణ అనంతరం వైద్యుడు సైఫ్ పై కేసులు నమోదు చేయాలని కోరుతూ ఫ్లెక్సీలతో ఎంజీఎం ఆసుపత్రి అత్యవసర విభాగం ముందు ధర్నా నిర్వహించారు.



ప్రత్యేక కార్యాచరణతో ...

ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రభుత్వ లక్ష్యాలను నిర్దేశించిన సమయంలో ప్రత్యేక కార్యచరణ ద్వారా పూర్తి చేయాలని, యుద్ధప్రాతి పదికన పనులు జరగాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరా బాద్ నుండి మునిసిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76 ప్రభుత్వ జీఓల ప్రకారం చేయాల్సిన క్రమబద్ధీకరణ, పోడు భూములు, ఆయిల్ పామ్ సాగుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. అనంతరం శాంతి కుమారి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామకంఠం, శిఖం , వక్ఫ్, దేవాదాయ భూముల మొదలగు వివరాలను ప్రోఫార్మా-1 ప్రకారం సేకరించా మన్నారు. సదరు భూమి క్రమబద్ధీకరణ చెసేందుకు నివేదిక తయారు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు అధికారులను అభినందించారు.జిల్లాలకు చేరే ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల పంపిణీ పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ యాప్ లో వెంటనే నమోదు చేయాలన్నారు. రాష్ట్రంలో జీహెచ్ఎంసీ మినహాయించి పట్టణాలలో నిర్మాణం పూర్తి చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం మరో 21787 లబ్దిదారుల ఎంపిక చేయాల్సి ఉందన్నారు. ఆ వివరాలను మరో వారం, పది రోజుల్లో ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలన్నారు. అర్హత సాధించిన దరఖాస్తులు పట్టా సర్టిఫికెట్‌లు సిద్ధం చేసామని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు సమయం తీసుకుని పంపిణీ పూర్తి చేయాలన్నారు. జీఓ 59 కింద రుసుము పూర్తి స్థాయిలో చెల్లించిన దాదాపు 1450 దరఖాస్తులు పట్టాలను పంపిణీ చేయాలన్నారు. పెండింగ్ దరఖాస్తుల స్క్రూటినీ 3 రోజుల్లో పూర్తి చేయాలని, మార్చి 20 నాటికి పట్టాల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. యిల్ పామ్ సాగు లక్ష్యాలను మార్చి లో పూర్తి చేయాలన్నారు. తెలంగాణ కు హరితహారం క్రింద వచ్చే సీజన్ లో నాటే మొక్కలు స్థానికంగా నర్సరీ నుంచి సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... జిల్లా పరిధిలో జీఓ 76 కింద ఎంపిక చేసిన లబ్దిదారుల పెండింగ్‌లో ఉన్న రూ.2.56 లక్షల రుసుము వసూలు చేసి చలాన్ జనరెట్ చేస్తామన్నారు. పట్టాల పంపిణికి కూడా సన్నద్ధం అవుతామని అన్నారు. అదనపు కలెక్టర్ దివాకర, డీఎఫ్ఓ లావణ్య, డీఎంహెచ్ఓ శ్రీరామ్, డీపీఓ విజయ్‌భాస్కర్, జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారం మాటున భూకబ్జాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే

దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్దంగా ఉండాలి..
రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదు
భూపాలపల్లి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధికారం మాటున భూకబ్జాలకు పాల్పడుతున్నాడని, పేదల పొట్టలు కొడుతూ కోట్లకు పరుగులు పెడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. ఎమ్మెల్యే అవినీతి పరుడు కాదని నిరూపించుకోవడానికి భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడిన తీరు సరిగా లేద న్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వ అరాచక పాలన దోపిడీని ప్రశ్నించినందుకు రేవంత్ రెడ్డి పై 120 కేసులు పెట్టి జైలుకు పంపారని తెలిపారు. గెలిచిన పార్టీ నుండి రాజీనామా చేసి మరల ఎన్నికల బరిలో దిగిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. తెలంగాణ రాకముందు కేసీఆర్, కేటీఆర్ కుటుంబానికి ఆస్తులు ఎంత ఉన్నాయో ఇప్పుడు తెలంగాణను ఎంత దోచుకున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. కేటీఆర్ కు వందల ఎకరాలలో విలాసవంతమైన ఫామ్ హౌస్ నిర్మిస్తుంటే అక్కడికి వెళ్లి ప్రశ్నించిన రేవంత్ రెడ్డిని జైలుకు పంపారని తెలిపారు. నాలుగు రోజుల క్రితం మొగుళ్లపల్లి మండలంలో రేవంత్ రెడ్డి పర్యటన నిమిత్తం ఆ సభకు రెండు రోజుల ముందే కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. పదవుల కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే అక్రమ సంపాదన ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. పెట్రోల్ కల్తీ చేస్తూ జైలుకు వెళ్లలేదా అని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పై విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే అవినీతి ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ఆయన భూ బాధితులు పెరిగిపోతున్నారని అన్నారు. మంజూరు నగర్ లో 186 సర్వే నంబర్లు 39 మంది పేదల భూమిని లాక్కునే ప్రయత్నం ఎమ్మెల్యే చేస్తున్నాడన్నారు. గిద్దె ముత్తారంలో ముస్లింలకు చెందిన 400 ఎకరాల భూమిని అదేవిధంగా వరికోల్‌పల్లి, కుమ్మరిపల్లిలో సుమారు 1400 ఎకరాల భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇందుకు భూపాలపల్లి లో జరిగిన కేటిఆర్ సభనే నిదర్శనమన్నారు. పలువురు మహిళలు తమ భూములను ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దౌర్జన్యంగా, అన్యాయంగా ఆక్రమించుకున్నారని గోడు వెళ్లబోసుకున్నారని గుర్తు చేశారు. ఆస్తులను కాపాడుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లో చేరిన దుర్మార్గుడు ఎమ్మెల్యే అని విమర్శించారు. దమ్ముంటే రేవంత్ రెడ్డిని పోటీ చేయడం అనడం కాకుండా.. తక్షణమే ఎమ్మెల్యే రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలోకి రావాలని, ప్రజలు చిత్తు చిత్తుగా ఓడిస్తారని అన్నారు. విప్లవాల గడ్డ భూపాలపల్లి లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువన సుందర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు భట్టు కరుణాకర్, ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ సమ్మయ్య నాయక్, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, పిప్పాల రాజేందర్, అంబాల శ్రీను, రంజిత్, రజినీకాంత్ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల్లో వెంచర్‌లు..



- కారు చౌకగా కొనుగోళ్లు.. కోట్లల్లో అమ్మకాలు
- అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్‌లు.. మ్యూటేషన్‌లు
- రియాల్టర్ల ఘరానా మోసం..దగా పడుతున్న సామాన్యులు
- పీవోటీ 1977 నవ్వుల పాలు నామమాత్ర చర్యలతో చేతులు ఎత్తేస్తున్న అధికారులు

నవతెలంగాణ-నర్సంపేట

అనుమతి లేకుండా వెంచర్‌లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. సాధారణ భూములైనా.. అస్సైండ్, ప్రభుత్వ భూములు... మరేవైనా రియల్టర్‌ల కన్ను పడిందంటే ఇక అంతే సంగతులు. కారు చౌకగా కొనుగోలు చేసి అధిక రేట్లకు అమ్ముతూ అనతిలోనే కోట్లు గడించాలనే నెపంతో ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నారు. వెరసి పేదోడికి జానెడు భూమి కరువైపోతున్న దుస్థితి నెలకకొంది. ఇలా ఎక్కడికక్కడ భూములన్నీ మటుమాయమౌతున్నా సంబంధిత అధికారులు అరికట్టలేకపోతున్నారు. దీంతో అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్‌లు, మ్యూటేషన్‌ల పర్వం ఇష్టారాజ్యంగా కొనసాగడంతో పేద, సామాన్యులకు వరంగా నిలిచిన పీవోటీ చట్టం-1977 అబాసుపాలవుతున్న పరిస్థితి. మరో వైపు లేఅవుట్ చేయకుండా, హద్దులు నిర్ణయించుండా ప్లాట్‌లు అమ్ముతూ మున్సిపల్ చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. ఇందుకు నర్సంపేట మున్సిపల్ పట్టణ పరిధి వెంచర్లే నిదర్శనం. పట్టణ పరిధి మాధన్నపేట రోడ్డులోని సర్వే నెంబర్ -111/1లో ఇటీవల అసైన్డ్ భూముల్లో వెంచర్ చేస్తున్నారు. అక్రమ పద్ధతిలో రోడ్లు వేసి చదును చేసి మట్టి పోసి ప్లాట్లుగా అమ్మకాలు చేస్తున్నారు. కొందరు బాహాటంగా హద్దు రాళ్లతో ప్లాట్‌లను చేసి అమ్మకాలు చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండతో రిజిస్ట్రేషన్‌లు చేయించుకుంటున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఇదే తీరులో పట్టణంలో తాజాగా వెలిసిన ఓ వెంచర్ మ్యాప్‌ల్లోనే ప్లాట్‌లను చేసి అమ్మకాలు చేయడానికి సిద్ధపడుతున్నట్లు తెలిసింది. అక్రమ వెంచర్‌ల రూపం దాల్చగానే రెవెన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉండగా నామమాత్రపు చర్యలతో సరిపెట్టుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అక్రమ లేవుట్‌లు, అసైన్డ్ భూముల ఆక్రమణలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

అసైండ్ పట్టాదారులకు పీవోటీ నోటీసులు జారీ చేశాం: వాసం రాంమూర్తి తహసిల్దార్ నర్సంపేట

అసైండ్ భూముల్లో వెంచర్ చేస్తుండడంపై పరిశీలించాం.అసైండ్ భూముల్లో ప్లాట్‌లను చేసి



అమ్మకాలు చేయడం పీవోటీ యాక్టు ఉల్లంఘించడమే అవుతుంది.అసైండ్ పట్టాదారులకు నోటీసులు జారీ చేశాం. ప్రభుత్వ భూమిని పట్టాదారుడు వ్యవసేయతర అవసరాలకు ఉపయోగించుకుంటే చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటాం..

అనుమతిలేని వెంచర్‌లో ప్లాట్‌లను కొనుగోలు చేయవద్దు:నాయిని వెంకటస్వామి, కమిషనర్ నర్సంపేటమాధన్నపేట రోడ్డులోని వెంచర్‌కు ఎలాంటి అనుమతి లేదు..అసైండ్ భూమి అయినందున ధరఖాస్తు చేసినా చట్ట ప్రకారం అనుమతి ఇవ్వడం కుదురదు..వెంచర్ చేస్తున్న భూమిని కొనుగోలు చేయరాదంటూ బోర్డును అమర్చుతాం. అనుమతి లేని వెంచర్‌లో ప్లాట్‌లను కొనుగోలు చేసి మోసపోవద్దు..రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేయడం నిబంధనలకు విరుద్ధం.



గర్భిణులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

బాలవికాస ఆర్గనైజింగ్ మేనేజర్ మంజులా రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్య సంరక్షణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాలవికాస ఆర్గనైజింగ్ మేనేజర్ మంజులారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోసార్ బాలవికాస కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం సర్పంచ్ వీసం సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంజులారెడ్డి హాజరై మాట్లాడారు. కెనడా ఫండ్ ఫర్ లోకల్ వారి ఆర్థిక సహాయంతో పైలట్ ప్రాజెక్ట్‌గా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న 25 ట్రైబల్ పాఠశాలలను ఎంపిక చేసి విద్యార్థినిలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారన్నారు. గ్రామంలోని కస్తూర్బాలో విద్యార్థినిలకు అవగాహన కల్పించడంతోపాటు శానిటరీ ప్యాడ్స్, బర్నింగ్ మిషన్ అందించామన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో మహిళలకు పోషకాహార పదార్థాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ వసంత, సూపర్వైజర్ సుమతి, అంగన్‌వాడీ టీచర్లు కుసుమ కుమారి మోక్షారాణి అరుంధతి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

27న స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కేటీఆర్ పర్యటన

రైతు ధన్యవాద సభ విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-వేలేరు

ఈనెల 27న రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా వేలేరు మండలంలోని షోడాషపల్లి శివారులో నిర్వహించే రైతు ధన్యవాద సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వేలేరు మండలంలోని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాసంలో సభ నిర్వహణకు సన్నాహకం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని చిల్పూరు, వేలేరు, ధర్మసాగర్ మండలాల్లోని ఎత్తైన గ్రామాలకు సాగునీరు అందించడం కోసం రూ.133 కోట్ల అంచనాతో మంజూరు అయిన మూడు లిఫ్టలకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. పీచర క్రాస్ రోడ్డు వద్ద శంకుస్థాపన, బహిరంగసభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర దివ్యాంగుల చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జెడ్పీటీసీ చాడ సరిత, పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల ఫోరం వేలేరు మండల అధ్యక్షులు కాయిత మాధవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మరిజె నర్సింగరావు, అధికార ప్రతినిధి ఏ రాజశేఖర్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





జన సమీకరణకు నిబద్ధతతో పని చేయాలి : ఎమ్మెల్సీ పల్లా

నవతెలంగాణ-ధర్మసాగర్

ఈనెల 27న ఐటీ, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఉమ్మడి మండలం షోడశపల్లి గ్రామంలో పలు అభివద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు విచ్చేస్తున్న సందర్భంగా జన సమీకరణకు ప్రతి ఒక్క కార్యకర్త, రైతు సమితి ఇన్చార్జులు, ప్రజా ప్రతినిధులు నిబద్ధతతో పనిచేయాలని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, కాకతీయ పట్టణాభివద్ధి సంస్థ నిర్వాహకులు, కార్యక్రమ పరిశీలకులు సుందర్ రాజు యాదవ్‌తో కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పుట్టిన ఊరు కన్నతల్లి లాంటిదని, తాను పుట్టిన సోడాషపల్లి గ్రామానికి ఎంతో కొం వేలేరు, ధర్మసాగర్ మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసేందుకు కషి చేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అభివద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కేవలం రాష్ట్రానికే కాకుండా దేశ రాజకీయాల్లో బీజేపీని ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్‌కు శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ.. ఏడు మండలాల్లో మండలానికి 4వేల నుండి 5వేలమందితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎంపీపీ నిమ్మ కవితా రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు జుబేదా లాల్ మొహమ్మద్, డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బండారు రవీందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్, మండల అధ్యక్షులు సర్పంచ్ మునిగేల రాజు, రైతు సమితి మండల కన్వీనర్ సోంపల్లి కరుణాకర్, సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, పెసరు రమేష్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



కలిసి పనిచేస్తే ఇతరులకు డిపాజిట్లు దక్కవు

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

బీఆర్ఎస్‌లో తామంతా కలిసి పనిచేస్తే ఇతర పార్టీలకు డిపాజిట్లు దక్కవని, ఏ పార్టైనా కలాస్ అవ్వడం ఖాయమని రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఈనెల 27న మంత్రి కేటీఆర్ దేవాదుల ఎత్తిపోతల పథకం శంకుస్థాపనకు విచ్చేస్తున్న సందర్భంగా చిల్పూర్ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నాహాక సమావేశంలో మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొని మాట్లాడారు. చిల్పూ ర్ మండలం నుంచి 5వేల మంది, స్టేషన్ ఘన్ పూర్ మండలం నుంచి 25వందల జన సమీకరణ చేసి విజయవంతం చేయాలని సూచించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివద్ధి పనులు దేశంలో ఎక్కడాలేవని అన్నారు. బీసీ ప్రధానిగా మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి వర్గంలో బీసీలకు చోటు ఇవ్వకపోవడం దురదష్టకరమన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వివాహ మహోత్సవంలో పాల్గొన్నగండ్ర, చల్లా

నవతెలంగాణ-మహదేవపూర్

కాటారం మండలంలోని బీఎల్ఎం గార్డెన్స్ లో మహాదేవపూర్ మండలం సూరారం వాస్తవ్యులు కుంభం పద్మ-లచ్చిరెడ్డి కుమార్తె మౌనిక-రవికిరణ్‌రెడ్డి వివాహం శుక్రవారం జరిగింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వధూవరులకు దుద్దిళ్ల ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్‌పూర్ మండలం లోని అన్నారం, మద్దులపెల్లి గ్రామాలలో పలు వివాహ వేడుకల్లో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, సర్పంచ్ వేమనూరు రమాదేవి చంద్రశేఖర్, మద్దులపెల్లి సర్పంచ్ సునీత సురేందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా కొనసాగుతున్న 'కంటి వెలుగు'

నవతెలంగాణ-మంగపేట

మండల పరిధి కమలాపురంలో శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు ఇన్‌చార్జి ఎంపీడీఓ పి శ్రీనివాస్ అధ్యక్షతన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీనియర్ నాయకులు చిట్టీ మల్ల సమ్మయ్య, కటికనేని సత్యనారాయణ, కోడం సత్యనారాయణ, పబ్బోజు సత్యనారాయణ చారి, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, మండల షోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, మండల మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు పంపాన పార్వతి, దేవనపల్లి అనురాధ, యూత్ కమిటీ ఉపాధ్యక్షులు నాగేందర్, ఎస్సీ సెల్ కమిటీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ

టేకుమట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగును ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు పెరుమళ్ళ చంద్రకళ మొగిలి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఉప సర్పంచ్ బచ్చల మమతా రమేష్, కార్యదర్శి శ్రీకాంత్, క్యాంపు వైద్యాధికారి రాజకుమారి, హెల్త్ అసిస్టెంట్ కృషా రెడ్డి ఆప్తోమెట్రిస్ట్ రవికుమార్, డీఈఓ రహీం పాషా , ఏఎన్ఎంలు మంజుల, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ఎంపీడీఓ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ గ్రామపంచాయతీలో శుక్రవారం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎం శంకర్‌నాయక్ సందర్శించి కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును, ప్రజలకు అందుతున్న సౌకర్యాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహాదేవపూర్ గ్రామ పంచాయతీ లోని అంగన్వాడి సెంటర్‌లను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పిల్ల లకు పౌష్టిక ఆహారం అందిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం మహదేపూర్ లో వారాంతపు సమీక్ష సమావేశం పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు నిర్వహించారు. ప్రతి గ్రామపంచా యతీలో ప్రతిరోజు 100 మంది కూలీలు ఉపాధి హామీ పనులలో పాల్గొనేటట్లు అవగాహన కల్పించాలన్నారు. వేసవి దృష్ట్యా హరితహారం మొక్కలకు తప్పనిసరిగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా వాచర్ల సహాయంతో నీరు పట్టించాల న్నారు. నాటిన ప్రతి మొక్క బతికేటట్లు గ్రామపంచాయతీ



కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గతంలో హరితహారం కింద నాటిన మొక్కలు చనిపోతే చర్యలు తప్పవన్నారు. ప్రతి నర్సరీలో షేడ్ నెట్‌లను ఏర్పాటు చేసి మొక్కలు చనిపోకుండా చూడాలని సూచిం చారు. జాబ్ కార్డుకు ఆధార్ అనుసం ధానం తప్పనిసరి అన్నారు. లేదంటే ఉపాధి హామీ కూలీల డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ కావని అన్నారు. ఎవరైతే ఉపాధి హామీ పనికి వెళ్లి డబ్బులు జమకాకుండా ఉంటే బ్యాంకు ఖాతాల జిరాక్స్‌లను సేకరించి మండల కంప్యూ టర్ సెంటర్‌లో అప్ప గించాలని ఆదేశించారు. ఎంపీపీ రాణిబాయి రామారావు, ఈజీఎస్ ఏపీవో రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా దుద్దిళ్ళ శ్రీనుబాబు

జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలో యువనేత దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్కం అశోక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, రామ్ మోహన్, మైనారిటీ సెల్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి, కుదురుపల్లి సర్పంచ్ కోటలక్ష్మి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు తన్నీరు రాఘవేంద్ర, కడార్ల నాగరాజు, ప్రణయ్, వార్డ్‌మెంబర్ మేసినేని రవిచందర్, బుర్రి శివరాజు, నయిమ్, ముక్తేశ్, ప్రభు కుమార్, దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



రాపల్లికోటలో....

రాపల్లికోట గ్రామంలో దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీనుబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి కాట్రేవుల నవీన్, గ్రామ శాఖ అధ్యక్షులు కల్ల గట్టయ్య, సీనియర్ నాయకులు కాటవేని రాజయ్య, బొగ్గుల తిరుపతి, గుండాల నీలయ్య, బొగ్గుల చంద్రయ్య, చల్ల సమ్మయ్య, బట్టి శ్రీను, రాజు, కిష్ట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

అంబటిపల్లిలో....

అంబటిపల్లి గ్రామంలో సర్పంచ్ విలాస్ రావు ఆధ్వర్యంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు తమ్ముడు, యువ నాయకుడు శ్రీనుబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ విలాసరావు, ఉప సర్పంచ్ శ్రీనివాస్ యువకులు శ్రీకాంత్, రాజబాబు, కృష్ణమూర్తి, నారం సాయి, రాముపల్లె సంతోష్ గుజ్జుల సాయి, షేక్ రఫీక్, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో ఒక దినపత్రిక కేలండర్ ఆవిష్కరించారు. నారం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ళ శ్రీనుబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేశారు. ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్య, ఎంపీటీసీ ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, ఆవిర్నేని ప్రకాష్‌రావు, సర్పంచ్‌లు జనగామ స్వరూప బాపు, శనిగరం రమేష్, జగన్‌నాయక్, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, తిరుపతిరావు, సంగ్గెం రమేష్, బొమ్మ రమేష్‌రెడ్డి, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, జిల్లా కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, యూత్ అధ్య క్షుడు గడ్డం క్రాంతి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు రాజా సమ్మయ్య పాల్గొన్నారు.

కాటారం : దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మద్దులపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. గార పెల్లి సెంటర్‌లో కేక్ కట్ చేసి పారిశుద్ధ్య కార్మికులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, సర్పంచులు అంగజాల అశోక్ యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్,మండల అధికార ప్రతినిధి కొట్టి శ్రీహరి, నాయకులు చీమల రాజు, హట్కరు ఉంసింగ్ , జాడి రమేష్, కొట్టే ప్రభాకర్ రఘు కామిడీ వెంకట్ రెడ్డి, మంత్రి ప్రభాకర్, కిరణ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



భగీరథ పైప్ లైన్ లీకేజీలను ఎస్ఈ పరిశీలన

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలోని నర్సింగాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలను శుక్రవారం మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం, సర్పంచ్ ఇర్ప సునీల్ దొర అధ్యక్షతన పరిశీలించారు. మండల కేంద్రంలో మేడారం రోడ్డు, సమ్మక్క సారలమ్మ ఆర్చ్ గేటు వద్ద, సిండికేట్ బ్యాంక్ వద్ద, నర్సింగాపూర్ లో మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీ కారణంగా నీరు వృధాగా పోతూ, నీరు కలుషితం అవుతోంది. దీంతో భగీరథ అధికారుల బృందం మండల కేంద్రం , నర్సింగాపూర్, ఇంద్రనగర్ పరిసరాలను పరిశీలించారు. ఈ రెండు రోజులలో నీరు లీకేజీ కాకుండా మరమతు పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ సుభాష్, డీఈఈ రవీందర్, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-మంగపేట

స్త్రీ-శిశు సంక్షేమశాఖ ద్వారా అందజేసే పౌష్టికాహారాన్ని గర్భిణులు తీసుకోవాలని బాల వికాస ఆర్గనైజింగ్ మేనేజర్ మంజులా రెడ్డి, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ వసంత కోరారు. శుక్రవారం మండలంలోని కమలాపురంలో ప్రతి నిధులు బాలవికాస కమ్యూనిటీ డెవలప్ మెంట్ ప్రోగ్రాంలో భాగంగా కెనడా ఫండ్ ఫర్ లోకల్ డోవలప్మెంట్‌లో భాడంగా మండలంలో ఎంపిక చేసిన అంగన్ వాడీల్లో గర్భిణులు, పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారం అందజే స్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సంస్థ ప్రాజెక్టు అధికారులు, అంగన్వాడీ, ఆశాలతో కూడిన బృంం బర్నింగ్ సమస్యలపై అధ్యయనం చేసి సమస్యల పరిష్కారాని కృషి చేయనున్నట్లు తెలిపారు. కమలాపురం అంగన్వాడీ సెంటర్ లోని 40 మంది గర్భిణులకు పౌష్టికాహారం అందజే సినట్లు తెలిపారు. వైద్యురాలు స్వప్నిక, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయప్ప, సైపర్వైజర్ కమల, అంగన్వాడీలు నర్సమ్మ, పుష్ప, పద్మ, తేజ, రజిత, విమల, విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బియ్యం పంపిణీ..

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలంలోని జగ్గయ్యపేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం కోనే పుల్ల సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు 25 కిలోల సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు కలకొండ రమేష్ బాబుతో కలిసి సర్పంచ్ పాత పెల్లి సంతోష్ పాల్గొని మాట్లాడారు. రైస్ లవ్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జగ్గయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు కల్పన కుమారి సూచనతో తన మిత్రురాలైన తూము గ్లోరీ- రత్న రాజ్ కుటుంబానికి చెందిన పుల్ల కొనె పాఠశాలలోని (108) విద్యార్థులందరికీ బియ్యం పంపిణీ చేశారు. పాఠశాలకు వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ కార్యక్రమంలో రుత్విక్, శ్వేత, రత్న రాజ్ ఉప సర్పంచ్ రాజు, విద్యా కమిటీ చైర్మన్ గణేష్, శైలేంద్ర తిరుమల కుమారస్వామి, అమ్ముల రాజయ్య, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : కార్యదర్శి

నవతెలంగాణ-గోవిందరావుపేట




పస్రా గ్రామపంచాయతీ ప్రజలు పన్నులను సకాలంలో పూర్తిస్థాయిలో చెల్లించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పంచాయతీ కార్యదర్శి పూజెం శరత్ బాబు అన్నారు. శుక్రవారం పస్రా గ్రామంలో పన్నుల వసూలు కార్యక్రమాన్ని పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ ఫైనాన్స్ ఇయర్ పూర్తి కావస్తున్నందున ప్రజలు నిర్ణీత వ్యవధికి ముందే పన్నులు చెల్లించి రసీదులు పొందాలని సూచించారు. నూరు శాతం పన్నులు వసూలు చేసి మండలంలో ముందు వరుసలో ఉండాలని కోరారు. అనం తరం పూర్తిస్థాయిలో పనులు చెల్లించిన యజమానులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పనుల విభాగం సహాయకులు కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ డైరెక్టర్ ఆదేశానుసారం ఈనెల 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రతి పాఠశాలలో ఘనంగా "జాతీయ సైన్స్ దినోత్సవం" జరుపుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రామ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించాల న్నారు. ఆసక్తికరమైన సైన్స్ అంశాలు చెప్పడం ప్రదర్శించడం, వ్యక్తిత్వ పోటీలు నిర్వహించడం, సైన్స్ మెటీరియల్ ప్రదర్శన, సైన్స్ ప్రయోగాలు, సైన్స్ పుస్తకాల ప్రదర్శన, పాపులర్ సైన్స్ అంశాల ప్రదర్శన, బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన, విజ్ఞాన మేళ నిర్వహించడంతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులను, గ్రామస్తులను విజ్ఞాన మేళాలో పాల్గొనేటట్లు చేయాలాన్నరు. జాతీయ సైన్స్ దినోత్సవం పై నిర్వహించిన కార్యక్రమాలను సంబంధిత ఫోటోలను, వీడియోలను జిల్లా సైన్స్ అధికారి బి స్వామికి పంపాలని సూచించారు.

డయాలసిస్ బాధితుడికి రూ.40వేలు ఆర్థికసాయం

- దాతృత్వం చాటుకున్న ఎన్నారై దుర్గా ప్రసాద్

నవతెలంగాణ-భూపాలపల్లి



కౌటం శంకర్ (34)కు ఆస్ట్రేలియాలో ఉద్యోగం చేస్తున్న తెలంగాణ వాసి నేరుగంటి దుర్గా ప్రసాద్ శంకర్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.40వేల ఆర్థిక సహాయాన్ని అందించి దాతత్వాన్ని చాటుకున్నారు. భూపాలపల్లి జిల్లా కుందూరపల్లి గ్రామ నివాసి కౌటం శంకర్ పది సంవత్సరాలుగా రెండు కిడ్నీలు పాడై డయాలసిస్‌తో బతుకీడుస్తున్నాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా అతని కిడ్నీలు పాడవడంతో మంచానికే పరితమయ్యాడు. కడు పేదరికంతో భార్యా పిల్లలను పోషించుకోలేక, వారానికి మూడు రోజులు డయాలసిస్ చేపించుకోలేక, కనీసం మందులు కొనుక్కునే పరిస్థితి లేదు. దీంతో శంకర్ భార్య లావణ్య(రజిత) కుటుంబ పోషణను భుజాన వేసుకొంది. వరంగల్ లోని ఒక పెట్రోల్ పంపు లో పని చేస్తూ భర్తకు ట్రీట్మెంట్ చేపిస్తోంది. వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న జిల్లా ఇన్‌చార్జి బాలల సంరక్షణ అధికారి వెంకటస్వామి సదరు సంఘటనను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. స్పందించిన ఎన్ఆర్ఐ దుర్గా ప్రసాద్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇలాంటి వ్యక్తులకు సాయమందించేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకటస్వామి, సీనియర్ అసిస్టెంట్ భాను కిరణ్, బాలల సంరక్షణ అధికారి రాజకొమురయ్య, ఎల్సీపీఓ మొహినొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బడా చోర్... కేసీఆర్

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ బడా చోర్ కేసీఆర్ అని, కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారని, సింగరేణి ప్రైవేటు పరం చేయాలని చూస్తోంది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తప్పులు కప్పిపుచ్చుకోవడానికే బీజేపీపై ఆరోపణలు చేస్తున్నారని, ఇక తుపాకి రాముడికి రోజులు దగ్గరపడ్డాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి మొదటి విడత పాదయాత్ర ముగింపు సందర్భంగా మంథని నియోజక వర్గం బూత్ కమిటీ సమ్మేళనం నిర్వహించారు. జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ గడ్డం వివేక వెంకట్ స్వామి, మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గం ఇన్చార్జి కీర్తి రెడ్డితో కలిసి బండి సంజయ్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కెసిఆర్, కేటీఆర్ పాలనలో ఒరగబెట్టిందేమీ లేదన్నారు. తండ్రి పెట్టిన భిక్షతో రాజకీయాలకు వచ్చిన కేటీఆర్ విమర్శలు చేసే ముందు ఆలోచించుకోవాలని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల అవినీతి జరిగిందని మంథని నియోజకవర్గం లోని తాడిచర్ల మండలంలో సింగరేణి గలను ప్రైవేటుపరం చేసి 200 కోట్ల రూపాయల స్కాంకు తెగబడ్డారని అన్నారు. చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు పనులు చేపట్టకుండా తాత్సర్యం చేస్తున్నారని అన్నారు. మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు హత్య రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇందుకు బాధ్యులైన వారెవరిని వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... మంథని నియోజక వర్గంలో అరాచకం పరిపాలన కొనసాగుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. మంథని నియోజక వర్గ ఇన్చార్జి సునీల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతం అభివద్ధి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని అన్నారు. ప్రాజెక్టుల్లో భూములు, జాగలు కోల్పోయిన రైతులకు ఏం లాభం చేశారని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరి హారం కూడా చెల్లించలేదని అన్నారు. రోజు రోజుకి ప్రజా చైతన్య యాత్రకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక తమ జెండా గద్దెలను కూల్చివేశారని అన్నారు. తమ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని అన్నారు.మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి, భూపాలపల్లి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా నాయకులు పాపయ్య, ఉదయ ప్రతాప్, రావుల రామ్నాథ్, అనిల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, దుర్గం తిరుపతి, బండం వసంత రెడ్డి, ఎంపిటిసి విజయ రెడ్డి, లావణ్య, భాస్కర్ రెడ్డి, పూసల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను ఏఓ తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి పలుగుల అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం మండల వ్యవసాయశాఖ అధికారి ఎం ప్రభావతి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు పౌష్టికారం అందించాలని రికార్డులు సక్రమంగా ఉండాలని అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లను ఆదేశించారు. ఆమె వెంట మద్దుల పెల్లి, పలుగుల అంగన్వాడీ టీచర్లు ఉన్నారు.

జాతీయ స్థాయి కవి సమ్మేళనం

నవతెలంగాణ-గణపురం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సామాజిక రచయితల సంఘం ఆధ్వర్యంలో మార్చి 5వ తేదీన జాతీయ స్థాయి కవి సమ్మేళనం నిర్వ హించడం జరుగుతుందని తెలంగాణా సామాజిక రచయితల సంఘం రాష్ట్ర సహ అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజేశంలు తెలిపారు. మహిళల జీవితాల్లోని సుఖదుఃఖాల గురించి 20 లైన్లకు మించకుండా కవితలను ఈనెల 28వ తేదీలోగా పంపాలని తెలిపారు. ఎంపిక చేసిన కవితలతో కవితా సంకలనం ను తీసుకు రావడం జరుగుతుంది అని అన్నారు. కవితలను 9848811424 నెంబర్‌కు పంపాలని అన్నారు. 116 మంది కవులకు మాత్రమే అవకాశం ఉందని, మార్చి 5న కరీంనగర్‌లో కవి సమ్మేళనము నిర్వహించబడుతుందని అన్నారు. అదే సభలో ప్రముఖుల చేత సర్టిఫికేట్, శాలువాతో పాటు రెండు పుస్తకాలు ఇస్తామని కామిడి సతీష్ రెడ్డి, రావుల రాజేశం తెలిపారు.



మేడిగడ్డలో డ్రైడే...

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అంబటి పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి మెడిగడ్డ గ్రామంలో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా సూపర్వైజర్ మసుక్ అలీ మాట్లా డుతూ గ్రామంతోపాటు ఇంటి పరిసరాలు పరిశుభ్రత గురించి తెలుసుకోవాలని అన్నారు. ఆయన వెంట ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఉన్నారు.

పలు ప్రాంతాల్లో సర్పంచ్ ముమ్మర పర్యటన

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్ర పరిధి పలు వార్డులు, వాడల్లో సర్పంచ్ శ్రీపతిబాపు శుక్రవారం పర్యటించారు. ప్రజల వద్దకే వెళ్లి,పలు సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఆసరా ఫించన్ల కోసం వేచి చూస్తున్న వారికి భరోసా నిచ్చారు. ముందుచూపుతో పలు సమస్యల పరిష్కారానికి వారధిగా పనిచేస్తున్నామని ప్రజలకు ధీమా ఇచ్చారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్య ను పరిష్కరించడానికి కృషిచేస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనిచేస్తున్నామని అ న్నారు. ఇందిరా నగర్‌లో తమ దృష్టికి వచ్చి న డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి పైపు లైన్ వేస్తామని అన్నారు. దుబ్బగూడెంలో రైతు మిత్ర ఇంటి ముందు మురికి నీటి సమస్యను గుర్తించామని, పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. నల్లా నీరు వృధాను అరికట్టడానికి ప్రజలే బాధ్యత వహించాలని ఆయన సూచించారు.

నిధులు మంజూరు చేయాలి : చల్లా నారాయణరెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గానికి అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని భూపాలపల్లి జిల్లాకు మొట్టమొదటిసారిగా పలు అభివద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేసినట్లు బీఆర్ఎస్ నాయకులు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాటారం, మల్హార్ మహదేవపూర్, పలిమెలలోని 34 వేల ఎకరాలకు నీరు అందించే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు రూ.600 కోట్లతో గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు అయినప్పటికీ పాలకుల,అధికారుల నిర్లక్ష్యంగా పనులు కాలేదన్నారు. నాలుగు మండలాల రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టు పనులు జరగలేదని, ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. .నాలుగు మండలాల కూడలి అయిన కాటారం మండలంలో ఏర్పాటుచేసిన తిమ్మన్న క్రీడా ప్రాంగణం స్పోర్ట్స్ కోట కింద వచ్చిన రూ. 80 లక్షలను కలెక్టర్ వెంటనే మంజూరు చేయాలన్నారు. క్రీడా ప్రాంగణంలో విద్యుత్ దీపాలు, సదర్ ట్రాక్, ఆఫీస్ రూమ్, టాయిలెట్స్ నిర్మాణానికి సహకరించాలన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు కింద ముంపునకు గురైన మహదేవపూర్, పలిమెల, కాటారం మండలాలలో గల గ్రామాలలో దాదాపు 6000 ఎకరాల భూమి ప్రతి సంవత్సరం వరద ముంపునకు గురవుతోందన్నారు. ఈ భూములను ప్రభుత్వం సేకరించి (ల్యాండ్ ఎక్యువేషన్) తగిన నష్టపరిహారాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

ఘనంగా శివపార్వతుల రథయాత్ర

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం మడికొండ దక్షిణ కాశీ హరిహర క్షేత్రం గా విరాజిల్లుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి సీతారా మచంద్రస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని తొమ్మిది రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ముగింపు కార్యక్రమం శివపార్వతుల రథ ఊరేగింపును నిర్వహించారు. ఆలయ అర్చకులు రాగిచేడు అభి లాష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ రథంపై శివపా ర్వతులను మడికొండ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరై రథ ఊరేగింపును ప్రారంభించారు. డప్పు చెప్పులు



కోలాటం మడికొండ పురవీధుల్లో రథయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శేషు భారతి, దేవాలయ చైర్మన్ దువ్వ నవీన్, దేవాలయ ధర్మకర్తలు నార్ల గిరి కుమారస్వామి, బుర్ర సంధ్యారాణి, ఓర్సు బాబు, భూపాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్, అర్చకులు విష్ణువర్ధనా చారి, ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







సదరంతో అర్హులందరికీ దివ్యాంగ ధృవీకరణ పత్రాలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

అంగవైకల్యంతో సదరం శిబిరానికి హాజరైన వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 94 మంది దివ్యాంగులకు డీఆర్డీఏ ద్వారా సదరం ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ బేతం నరసింహస్వామి తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సదరం క్యాంపుకు 81 మంది హాజరుకాగా నిర్ధారణ పరీక్షలు చేశారు. అర్హులైనదివ్యాంగుల అందరికీ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం నుండి సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు డిఆర్‌డిఎ పెన్షన్ విభాగం అధికారులు పేర్కొన్నారు. ఈ సదరం శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్లు పి.సారంగపాణి, అంజయ్య ఆడియో లాజిస్ట్, మానసిక విభాగం వైద్యులు రాము నాయక్, వీరన్న, డిఆర్డిఏ సదరం విభాగం అధికారులు రవికృష్ణ, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కమలాపూర్

ఉప్పల్ గ్రామంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్ వు ప్రారంభించారు. శుక్రవారం ఉప్పల్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో ఆధార్ నమోదు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు, బ్యాంక్ మేనేజర్ ధరావత్ గిర్మోజి నాయక్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఆధార్ కార్డులలో లోపించిన తప్పులను సవరించుకోని నూతన ఆధార్ కార్డులను పొందవచ్చునని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఎర్రబెల్లి సంపత్ రావు, ఆధార్ నమోదు కేంద్రము ఆపరేటర్ జక్కు సాయిచరణ్ గౌడు, జక్కు రాజు గౌడు, పుల్లూరి శ్రీనివాస్ రావు , బ్యాంక్ సిబ్బంది భారతి, అనిత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

'టెలీ లా' యాప్‌తో ఉచిత న్యాయ సలహాలు

బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రెటరీ అడ్వకేట్ ఆనంద్ కుమార్



నవతెలంగాణ-వరంగల్

'టెలి లా' లో ఉచిత న్యాయ సలహాలు పొందవచ్చునని వరంగల్ బార్ అసోసియేషన్, లైబ్రరీ సెక్రెటరీ, టెలి లా-కం రిటైనేర్ లాయర్, డీఎల్ఎస్ఎ వరంగల్ అడ్వకేట్ ఆనంద్ కుమార్ అన్నారు. వరంగల్ పోచమ్మ మైదాన్ తన ఛాంబర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణాలు అభివృద్ధి చెందుతున్నప్పుడు భూములు ధరలు విపరీతంగా పెరగడంతో కొంత మందితప్పుడు డాక్యుమెంట్‌లు సృష్టించుకొని భూములను ఆక్రమించుకొనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి సమస్యలు గ్రామాల్లోని పేదలకు ఎదురైనప్పుడు వారు ఎలా పరిష్కారించు కోవాలో తెలియక చాలా మంది నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఎవరికైనా భూతగదాలు, ఇళ్ల స్థలాలు, పట్టాలు, అస్తి తగాదాలు, భార్య భర్తల మధ్య తగాదాలు, కన్స్యూమర్ ఫోరం, రెవెన్యూ, న్యాయపరమైన ఎలాంటి సలహా అయినా పరిష్కారం కావడం కోసం 'టెలి లా సిటిజన్' యాప్ అనేది ప్లే స్టోర్‌లో అందుబాటులో వుంటున్నదని తెలిపారు. ఉచితన్యాయసలహాలు పొందాలను కొనే వారు మీ దగ్గరలో ఉన్న మీసేవ ద్వారా కూడా నమోదు చేసుకుంటే నేరుగా గానీ, వీడియో కాన్ఫరెన్స్‌లోకానీ, ఫోన్‌చేసి మీకుఉచిత న్యాయ సలహాలు పొందవచ్చు అన్నారు. టెలిలా డాట్ కాం అనే వెబ్ సైట్ ద్వారా సీఎస్‌సీలో నమోదు చేసుకుంటే మీరు ఫోన్‌లో సలహా తీసుకోవచ్చు లేదా నేరుగా డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ వరంగల్ కోర్టు నందు వచ్చి అప్లికేషన్ పెట్టు కోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

కాజీపేటలో ప్రింటర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-కాజీపేట

ముద్రణా యంత్రాన్ని తయారు చేసిన జోహాన్స్ గుటన్ బర్గ్ జయంతి సందర్భంగా శుక్రవారం కాజీపేట చౌరస్తాలో కాజీపేట ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రవీణ్ గ్రాఫిక్స్ మునిగాల ప్రవీణ్ జాన్ అధ్యక్షతన ప్రింటర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ జాన్ మాట్లాడుతూ మొట్టమొదటి ముద్రణా యంత్రాన్ని కనుగొన్న మాన్‌అఫ్‌ది మిలీనియంగా ప్రసిద్ధి చెందిన జాన్‌గుటెన్ బర్గ్ నుస్మరిస్తూ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర ప్రింటర్స్ వీరస్వామి, శ్రీగ్రాఫిక్ రజనీకాంత్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మత్స్య సొసైటీ ఎన్నికలకు 42 నామినేషన్లు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాక మత్స్య పారిశ్రామిక సహకారసంఘం ఎన్నికలకు నోటిఫికేషన్లు జారీ చేయడంతో, 9 డైరెక్టర్ స్థానాలకు 42 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి విజయభాస్కర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జరిపిన నామినేషన్ల స్క్రూటినీలో అన్ని నామినేషన్లు సరిగా ఉండటంతో 42 నామినేషన్ల అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు తెలిపారు. ఈనెల 25న నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడుగంటల వరకు ఉంటుందని, నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తికాగానే తుది జాబితాను ఎన్నికల చిహ్నములతో సాయంత్రం ఐదు గంటలకు ప్రకటిస్తామని తెలిపారు. ఎన్నికలను పెద్దకోడపాక రైతు వేదికలో మార్చి 2న ఉదయం 9 గంటల వరకు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించి, అదే రోజు ఓట్లలెక్కింపు ప్రక్రియపూర్తి చేసి, పాలకవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియకు సంఘ సభ్యులందరూ సహకరించాలని ఎన్నికల అధికారి విజయభాస్కర్ రెడ్డి కోరారు.

జాతీయ హార్టికల్చర్ మేళాకు శ్రీకాంత్



నవతెలంగాణ-వర్ధన్నపేట

కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని హేసరగట్టు లో ఈ నెల 22 నుండి 25 వరకు జరుగుతున్న జాతీయ హార్టికల్చర్ మేళాకు ఇటీవల జాతీయ యువ పురస్కార గ్రహిత జక్కి శ్రీకాంత్‌కు రేపుజరిగే ముగింపు జాతీయ హార్టికల్చర్ మేళాకు ఆహ్వానం అందింది. ఈసందర్భంగా కృషి విజ్ఞాన్ కేంద్ర మామునూర్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న తెలియజేశారు. జాతీయస్థాయిలో జరిగే హార్టికల్చర్ మేళాకు ఆహ్వానం రావడం తనకి ఎంతో సంతోషంగా ఉందని జాతీయ పురస్కార గ్రహీత జక్కి శ్రీకాంత్ అన్నారు. ప్రస్తుతం ప్రకతి వ్యవసాయం ద్వారా పండించే పంటలు కూరగాయలు పండ్లు మానవ మనుగడకు ఎంతో సహకారం అని వాటిపై అవగాహన పెంచుకొని యువతను చైతన్య పరిచయం తన బాధ్యతని అన్నారు.

దుర్గమ్మ దేవాలయంలో చోరీ



నవతెలంగాణ-రాయపర్తి

అమ్మలగన్న అమ్మదుర్గమ్మ.. భక్తుల బాధలు తీర్చే ఇంటి ఇలవేల్పు.. కోరినకోరికలు తీర్చే బంగారు దేవతగా కొండూరులోని దుర్గమ్మ విరాజిల్లుతోంది. చుట్టూ పక్క గ్రామాల్లో భక్తులు ఆలయానికి పోటెత్తుతుంటారు. అయితే భక్తులకు రక్షగానిలిచే ఆ దుర్గమ్మగుడికి ఇప్పుడు రక్షణ లేకుండాపోయింది. ఎంతో ప్రఖ్యాతిగాంచిన ఆలయంలో గురువారం రాత్రి హుండీ చోరీ జర గడం కలకలం రేపింది. అయితే చుట్టూఎంతో పకడ్బందీగా సీసీ కెమెరాలతో నిఘా ఉన్నప్పటికీ దొంగలు రెచ్చిపోయారు. ఈ క్రమం సీసీ కెమెరాల వైర్లను కట్ చేసే గర్భగుడి ముందు ఉండే హుండీని ఆలయం నుంచి సుమారు 200 మీటర్ల రాయపర్తి వైపు ఎత్తుకెళ్లారు. హుండీని బండరాళ్లతో పగలగొట్టే ప్రయత్నం చేశారు. హుండీ పగలకపోవడంతో దొంగలుబండరాళ్లతో భీభత్సం సృష్టించిన ఆనవాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. హుండీఎంతకు పగలకపోవడంతో అక్కడేవదిలేసివెళ్లారు. ఆలయ నిర్వాహకులు ఉదయం వచ్చిచూసి ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. అయితే ఇక ఆలయంపరిసరాల్లో ఉన్న సీసీకెమెరాల్లో రికార్డయిన పుటేజీని ఆలయ నిర్వాహకులు పోలీసులకు అందజేశారు. ఇకతఈ ఘటనపై కేసునమోదు చేసుకున్న పోలీసులు నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు.

పరిశోధనలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

ఎన్ఐటీ సీనియర్ ప్రొఫెసర్ డి.దినకర్



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

జాతీయ సైన్స్ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సైన్స్, మెడికల్ ఇంప్లాంట్స్ అంశంపై పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాలలో సదస్సును నిర్వహించారు. ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎన్ఐటి వరంగల్ సీనియర్ ప్రొఫెసర్ డి.దినకర్ ముఖ్య అతిథిగా హాజరై మానవాళికి సైన్స్ ఎన్ని రకాలుగా ఉపయోగపడుతుందో వివరించారు. విద్యార్థులు ఇప్పటినుంచి పరిశోధనలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. వైద్యరంగంలో మానవ శరీరంలో ఉపయోగించే ఇంప్లాంట్స్ తయారీ, వాడకంలో మెటీరియల్ సైన్స్ పాత్ర గురించి వివరించారు. ఈ సదస్సుకు భౌతిక శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ సిహెచ్. స్నేహలతారెడ్డి అనుసంధానకర్తగా వ్యవహరించగా కరీంనగర్ వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాల రిసోర్స్ పర్సన్ డాక్టర్ బాపూజీ, పాల్గొన్నారు. అనంతరం ఎన్ఐటీ ప్రొఫెసర్ దినాకర్‌ను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుహాసిని, పరీక్షల అదనపు నియంత్రణాధికారి డాక్టర్ రేణుక అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.పార్వతి, అడిషనల్ కంట్రోలర్ బి.శిరీష, కంప్యూటర్ డిపార్ట్‌మెంట్ అరుణ, అధ్యాపకులు జి.సావిత్రి, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకు సమప్రాధాన్యత

శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్



నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్రంలోని అన్ని కుల సంఘాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేటఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.శుక్రవారం మండలంలోని ఇల్లందలో రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వివిధ కుల సంఘాల కమ్యూనిటీ భవన నిర్మాణాలకు బండ ప్రకాష్‌తో కలిసి ఎమ్మెల్యే అరూరి రమేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సుంకరి సాంబయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఒక్క ఇల్లంద గ్రామంలోనే ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు రూ. 55లక్షలు, యాదవ కమ్యూనిటీ హాల్ రూ.35లక్షలు, ఎస్సి కమ్యూనిటీ హాల్‌కు రూ.35లక్షలు, గౌడ కమ్యూనిటీహాల్‌కు రూ.35లక్షలు, మున్నూరుకాపు కమ్యూనిటీ హాల్ రూ.10లక్షలు, ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ రూ.5లక్షలు, రజక కమ్యూనిటీ హాల్‌కు రూ. 5 లక్షలు మొత్తం రూ.1.80కోట్లతో కుల సంఘాల భవనాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కులవృత్తులకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చారని వెల్లడించారు. రాష్ట్రంలో గోర్లు, ఉచిత చేపపిల్లల పంపిణీతో ఆయాకుల సంఘాలలో గణనీయమైన అభివృద్ధి సాధించడమే కాకుండా ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయాని తెలిపారు. వీటితో పాటు గౌడ కార్మికులకు పన్నుమాఫీ, రజకులకు విద్యుత్‌సబ్సిడీవంటి అనేక కార్యక్రమాలతో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, జెడ్పీటీసి మార్గం బిక్షపతి, వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి, ఎంపిటిసిలు శ్రీనివాస్,జ్యోతి, ఆత్మ చైర్మన్ గోపాల్ రావు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి అశోక్, ఉప సర్పంచ్ రాజ్ కుమార్, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్రం కుట్ర

- ఈజీఎస్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేయాలి
- ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులకు రాష్ట్రం అండ
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేయడం దుర్మార్గమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకానికి కేవలం రూ.29 వేలకోట్ల నిధులను మాత్రమే కేటాయించడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. కూలీలకు ఉపాధిహామీ పనులు క్రమేణ లేకుండా చేయడానికే బడ్జెట్‌లో కోత విధించిందని విమర్శించారు. జాబ్‌కార్డులు కలిగిఉన్న కూలీలకు అనేక సాంకేతిక సమస్యలు సృష్టించడం వల్ల ఇప్పటికే మస్టర్‌లో నమోదు కాకుండాపోయి నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మాణం చేసి కేంద్రానికి పంపించినా పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయానికి అనుసంధానం చేయడం వల్ల కూలీలకు పనిదినాలు దొరకడంతో పాటు రైతులకు పెట్టుబడి భారం తగ్గుతుందన్నారు. ఈ డిమాండ్‌ను బీఆర్ఎస్ దేశ వ్యాప్తంగా తెరమీదకు తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించేందుకు పోరాడనుందని తెలిపారు.ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

ఇప్పటికే ఫీల్డ్‌అసిస్టెంట్‌లు, ఈసీ, టీఏ, సీవో, సీఏ, ఏపీవోల సమస్యలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రణాళిక ఉపాధ్యక్షులు బోయినపెల్లి వినోద్ దృష్టికి తీసుకెళ్లామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాష్ట్ర అధ్యక్షులు మోహన్ రావు, టీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగయ్య, కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, సేవల సంఘం రాష్ట్ర కార్యదర్శి విజయ్, ఎఫ్ఎల్ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల రవి, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ రూ.50.07 కోట్లు



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట పురపాలక సంఘం 2023-2024 వార్షిక అంచనా బడ్జెట్ రూ.50.07కోట్లు కేటాయించారు.శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్ అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కలెక్టర్ పీ.గోపి, అదనపు కలెక్టర్ అశ్వినితానాజీవాకడే హాజరయ్యారు. ఈ సమావేశంలో చైర్‌పర్సన్ రజినీకిషన్ బడ్జెట్‌నువెల్లడించారు. పెద్ద మొత్తం రూ.14,12,96,000లు కేటాయిం చామని ఇందులో పన్నుల రూపేణ 5.07 కోట్లు, అద్దె ఆదాయం ద్వారా రూ.1.16కోట్లు సానిటేషన్ రూ.35.60 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా రూ.1.09 కోట్లు, నాన్‌ప్లాన్ గ్రాంట్ రూ.3.20కోట్లు, ప్లాన్ గ్రాంట్ రూ.6కోట్లు అంచనా బడ్జెట్‌లో రూపొందించామని ప్రారంభ నిల్వ రూ.1ఒక కోటి 9లక్షల 80 వేలు కాగా మొత్తంగా రూ.14 కోట్ల 12లక్షల 96 వేలుపెద్దమొత్తం పద్దుగా ఇతర గ్రాంట్‌లు రూ.35.015 కోట్లు బడ్జెట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు. వ్యయములకింద వేతనాలు రూ.4.50కోట్లు,సానిటేషన్ విభాగానికి రూ.94.05లక్షలు, విద్యుత్‌చార్జీల చెల్లింపు రూ.1.01కోట్లు, రుణం చెల్లింపు రూ.2లక్షలు, గ్రీన్ బడ్జెట్ కింద రూ.92.31లక్షలు, 1/3 మిగులు బడ్జెట్ ఇంజనీరింగ్ విభాగం రూ.89లక్షలు, పరిపాలన విభాగం ఖర్చు రూ.62.90లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం రూ.2లక్షలు, వార్డుల వారిగా ఖర్చు రూ.59 లక్షలు, నాన్‌ప్లాన్‌గ్రాంట్ రూ.3.20 కోట్లు, ప్లాన్ గ్రాంట్ రూ.6కోట్లు అంచనా వ్యయముగా రూపొందించామన్నారు. ప్రభుత్వం నుంచి ఇతర గ్రాంట్‌లు రూ.35.015 కోట్లు అంచనా బడ్జెట్‌ల కేటాయించామని వివరించారు.ఈ బడ్జెట్‌ను కౌన్సిల్‌ను ఆమోదించినట్లు ప్రకటించారు.

మౌళిక సౌకర్యాలు మెరుగుపర్చడానికి బడ్జెట్ కేటాయింపు : జిల్లా కలెక్టర్ బీ.గోపీ

పట్టణ ప్రజలకు మౌళిక సౌకర్యాలు కల్పించడానికి మున్సిపల్ బడ్జెట్ కేటాయింపులు ఉపయోగపడాలని కలెక్టర్ బీ.గోపీ అన్నారు. బడ్జెట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై కలెక్టర్ మాట్లాడుతూ మున్సి పల్ సాధారణ నిధులకల్పన మరింతగా పెరుగాల్సిన అవసరం ఉందన్నారు. ప్ర భుత్వం కేటాయించిన నిధులను సరైన ప్రణాళికతతో అభివృద్ధి పనులు చేపట్టా లని సూచించారు.ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్‌లు పలుసమస్యలను, అంశాలను ప్రస్తావించారు. పాకాల్‌రోడ్డులోని సర్వే నెంబర్ 55లోని శ్మశానవాటిక స్థలాన్ని సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలని 4వ వార్డు వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు, వరమ్మ తోటలోని గ్రీన్ ల్యాండ్‌కు ప్రహరిగోడ నిర్మాణంచేయాలని,సంజయ్‌గాంధీ నగర్‌లోని పాఠశాలకు ప్రహరి గోడ ఏర్పాటు చేయాలని వార్డుసభ్యులు కోరారు. ఆసరా పింఛన్ లబ్దిదారులకుకార్డు ఉండి కూడ పింఛన్‌లు రావడంలేదని, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి ఎద్దడిలేకుండా మిషన్ భగీరథ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, డంపింగ్ యార్డు వ్యర్థాలను రీసైక్లింగ్ చేయాలనికోరారు. ఈ మేరకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగు చర్య లు తీసుకుంటామని చెప్పారు.ఈ సమావేశంలో వైఎస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

తూర్పులో కొండాకు అండదండ ఎవరు



కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై కొండా దంపతులు ధీమా

తూర్పు నియోజకవర్గంపైనే ఎక్కువ ఆసక్తి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లపై ప్రత్యేక దృష్టి

అనుకుల వర్గాలతో విస్తృతంగా సమాలోచనలు..

ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు..

గత వైభవ పునరుద్ధరణకు అహర్నిశలు కృషి

నవతెలంగాణ-వరంగల్

చాలా కాలం తర్వాత స్తబ్దంగా ఉన్న ఒకప్పటి తూర్పు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొండా సురేఖ దంపతులు రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఉనికిని చాటుకుని నిమిత్తమేమో గాని వరంగల్ తూర్పు నియోజకవర్గం పై గట్టి సాధిస్తామని తూర్పు నియోజకవర్గం నుండి బరిలోకి దిగుతామని గత కొంత కాలం నుండి పలు సందర్భాల్లో సూచిస్తూ వస్తున్నప్పటికీ ఇది వాస్తవమేనంటూ ఇటీవల కొండా మురళీధర్‌రావు తూర్పు నియోజకవర్గంలో ఈ విషయమై తమ అను కులమైన వారితో పాటు వివిధ వర్గాల వారితో గతంలో తమకు అనుకూలంగా పనిచేసిన వారితో సమావేశమైనట్లు సమాచారం.

తూర్పులో విస్తృత ప్రచారంతో ముందుకు

ఎలాగైనా రాబోవు ఎలక్షన్లలో తూర్పు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందని భావిస్తున్న కొండా దంపతులు ఇప్పటి నుండే నియోజకవర్గంలో విస్తృతస్థాయిలో పర్యటిస్తూ ప్రత్యర్థులు ఎవరున్నా, ఎదుర్కొనేం దుకు సన్నద్ధంగా ఉండేందుకే కొండా దంపతులు వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. తూర్పు నియోజకవర్గంలో అనుకూల ప్రతికూల నాయకులను సైతం కలిసి తమవైపుకు నడుచుకునే విధంగా కొండా మురళీధర్ రావు చొరవ తీసుకుంటున్నట్లుగుసగుస లాడుకుంటున్నారు.

కొండామురళీధర్ రావు స్వతహాగా మంచి మనిషి అయినప్పటికీ వచ్చిన తర్వాత ఎదురైన సవాళ్లతో కొన్ని కార్యకలాపాలు ప్రజల్లో ఒక రకమైన భయాందోళనలతోపాటు తాను ఏది చెప్తే అది వేదమని లేకుంటే ఇబ్బందులు తప్పనిసరి అని పట్టు వీడని వెనకాడని వాడని అపోహలు లేకపోలేదు. మురళి దంపతులు మొదటి నుండి అనుకూల రాజకీయ వాతావరణంలోని ప్రత్యర్థులను ఎదుర్కొనే వారని క్రమేణాపార్టీల మార్పు, అయా సందర్భాలలో తప్పని పరిస్థితులలో పార్టీలు మారడంకొంత రాజకీ యంలో వెనకడుగు వేయవలసి వచ్చిన ప్రత్యక్షంగా తాను నమ్మిన అనుచరులు కొంత మేర సహకరించలేదని అనుమానాలు ఊహాగానాలు వినిపించాయి.

కొండా మురళీధర్‌రావు ఎప్పుడు ఎమ్మెల్యే టికెట్ ఆశించకపోయినా ఎమ్మెల్సీగా పలుమార్లు విజయం సాధించి రాజకీయంలో తన ఒరవడిని సృష్టించారు. సురేఖకు అండగా బలహీన వర్గాలకు చేరువగా ఉంటారన్న మురళీధర్‌రావు కొందరిలో కఠిన స్వభావుడని ముద్ర లేకపోలేదు. అవినీతి పట్ల నిష్పక్షపాతంగా కఠినంగా ఉండటమే కొంతమందిలో కొండాపై కొంత అసూయ లేక పోలేదని వాదనలు ఉన్నాయి. ఏమైనాప్పటికీ 2018 వరంగల్ తూర్పు నియోజకవర్గ టికెట్‌ను ఆశించిభంగపడి పరకాల నియోజకవర్గంలో నుండి బరిలోకి దిగి కొండా సురేఖ ఓటమిపాలు కావడం తరువాతి కాలంలో పార్టీలో తరచుగా పాల్గొనకపోవడం తర్వాత జరిగిన పరిణామాలలో కాంగ్రెస్ అధిష్టానం వరంగల్ తూర్పున టికెట్ తమకే కేటాయిస్తుందన్న బలమైన వాదనలతో తిరిగి గతంలో కోల్పోయిన తూర్పు నియోజకవర్గం స్థానాన్ని ఈసారి తప్పనిసారి నిలబెట్టుకునే విధంగా కొండా దంపతులు ఇప్పటినుండి ఎలక్షన్ల కొరకు పక్క ప్రణాళికలతో ముందుకు సాగుతున్నట్లు పలువురు చర్చించుకుం టున్నారు.

చర్చనీయాంశంగా సమీక్షలు ...

ఇప్పటికే నగరంలో కొండామురళీ బహిరం గంగా అంతర్గతంగా అంతకుముందు పనిచే సిన వారిని అనుకూలమైన వారిని తమకు సహకరిం చే వారిని కలుస్తూ తమవైపుకు మార్చుకొనే టట్లు తెలిసింది. ఏమైనా కొండామురళి తమ అనుచరులతో సమావేశం తమదైన శైలిలో నియోజక వర్గంను చుట్టేస్తూ ఉండడం ప్రజల్లో చర్చ అంశంగా మారింది. ఒకవేళ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి కొండా దంపతులకు టికెట్ లభిస్తే ప్రత్యర్థులు కూడా బలమైన నాయకున్ని ఎన్నుకునే విషయమై పునరాలోచించుకోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు లేకపోలేదని పలువురు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ తూర్పులో పాగా వేయాలంటే నేతలు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాల్సిందే

విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నారనిప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ మర్కాజీ, ప్రాక్టీసింగ్ పాఠశాలలో అభ్యాసన దీపికలు, ఎగ్జామ్‌కిట్స్‌ను వినయ్‌భాస్కర్ పంపిణీ చేసి విద్యార్థులకు అభ్యాసన దీపికలు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేసి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా 'మన బస్తీ మనబడి' కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. విద్యార్థుల విజ్ఞానానికై అభ్యసన దీపికాలు అందిస్తున్నామని విద్యార్థుందరికీ పరీక్షలు రాయడానికి అవసరమయ్యే పరికరాలను అందించిన సంతోష్‌కు అభినందనలు తెలిపారు. మనబస్తీ-మనబడి కార్యక్రమములో భాగంగా 12రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆదేసమయంలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ రోజు పిల్లలతో కలిసి భోజనం చేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ హై, కార్పొరేటర్లు చెన్నం మధు, సోద కిరణ్, ఎలకంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో రసాయనశాస్త్రం పాత్ర కీలకం



నవతెలంగాణ-కాజీపేట

ప్రస్తుత సమాజంలో రసాయన శాస్త్రం కెమిస్ట్రీ పాత్ర కీలకమైందని సీఎస్ఐఆర్ ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ అంబేద్కర్ లర్నింగ్ సెంటర్లో రసాయన శాస్త్ర విభాగం ఇనార్గాని క్, ఆర్గానోమెటాలిక్ కెమిస్ట్రీలో ఇటీవలి పురోగతిపై రెండు రోజుల జాతీయ సదస్సును ఫిబ్రవరి 28న సర్వీస్ నుండి పదవీ విరమణ పొందుతున్న ప్రొఫెసర్ కె.లక్ష్మారెడ్డి సేవలను గౌరవించేందుకు సదస్సునుశుక్రవారం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఎస్ఐఆర్ ఐఐసిటి డై రెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ రంగారావు, ప్రొఫెసర్ రామానుజాచారి, ప్రొఫెసర్ ఎస్ జొన్న లగడ్డ, ప్రొఫెసర్ జగన్నాధస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక,సామాజిక అభివృద్ధితోనే మహిళా సాధికారత

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-వర్ధన్నపేట

కుటీర పరిశ్రమలను ఏర్పా టు చేసుకొని ఆర్థిక అభివృ ద్ధితోపాటు సామాజిక అభివృద్ధి సాధించినప్పుడే మహిళ సాధికా రతకు సార్థకత మవుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో నర్మదా గ్రామైక్య సంఘం లోని శ్రీగణపతి స్వయం సహాయక సంఘం సభ్యురాలు జనగాం మౌనిక రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన క్లాత్‌స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం కషి చేస్తుంద న్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాయితీ రుణాలు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్‌ద్వారా పరిశ్రమలను నెలకొల్పడకు కషి చేస్తుందని ఎమ్మెల్యే రమే ష్ అన్నారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీ టీసీ మార్గం బిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్‌ఖన్నా, ఆత్మ చైర్మన్ గోపా లరావు, సర్పంచ్‌లు సుంకరిసాంబయ్య, గుజ్జ సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజకు మార్, ఎంపీటీసీలు గుడిశాల శ్రీనివాస్, జ్యోతిరమేష్,పాషా,మండల పార్టీ అధ్యక్షు డు తూళ్ల కుమారస్వామి, ఏపీఎం వేణు, సీసీ గోలి కొమురయ్య, వివిధ శాఖల అ ధికారులు, వార్డుసభ్యులు, వివో అధ్య క్ష, కార్యదర్శులు తుల శ్రావణి, రజిత, సరిత, మహిళా సంఘాల లీడర్లు తది తరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-తొర్రూరు



ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ పరిమళ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలను 99492 26058 నెంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకొని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని ఆమె కోరారు.

ఆత్మవిశ్వాసంతో అద్భుతాలు

నవతెలంగాణ-మహబూబాబాద్



విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉంటే అద్భుతాలు సృష్టించవచ్చని ఎంతటి విజయనగైనా సాధించవచ్చుఅని ఏటిఐ సంస్థ శిక్షకుడు మార్టిన్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై ఉండే భయాన్ని మనోవిజ్ఞాన సామర్థ్యం పెంపు జ్ఞాపక శక్తికి సంబంధించి మెలకువలు నేర్పించేందుకుగాను మార్టిన్ శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడంద్వారా భవిష్యత్తులో ఎన్నో విజయాలు అధిరోహించవచ్చని సూచించారు. చదువులో సామాన్య విద్యార్థులు కూడా భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి మధు వైస్ ప్రిన్సిపాల్ భార్గవి ఏవో సుధాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్



ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల 27,28న నిర్వహించే దండోరా రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని మాదిగ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొంగర శంకర్ సీనియర్ న్యాయవాది కోప్పుల శంకర్, మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు దర్శనం రామకృష్ణ, పిలుపు నిచ్చారు. శుక్రవారం మహబూబాబాద్ లో కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతూ తెలంగాణలో మాదిగలకు రావలసిన న్యాయమైన వాటా సాధించటానికి కేంద్రంలో ఉన్న వర్గీకరణ అంశాన్ని పరిష్కరించడానికి మాదిగ జాతిని సంఘటితం చేసి పోరాటం చేయడమే మార్గమని మాదిగ హక్కుల దండోరా భావిస్తుదన్నారు. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు జనాభా దామాషా ప్రకారం వాట కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ పోరాటంలో అగ్రభాగాన ఉండి పోరాటం చేసి తెలంగాణ సాధించిన మాదిగ జాతి బిడ్డలను దళిత బంధు ద్వారా ఆదుకోవాలని కోరారు. మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సొంత స్థలంలో ఇల్లు కట్టుకునే దళితులకు పది లక్షల రూపాయలు మంజూరు చేయాలని, రాజకీయ పార్టీల వైఖరిని ఎండగట్టి మాదిగ హక్కుల సాధన లక్ష్యంగా ఖమ్మంలో జరిగే రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్. వెంకటేష్, మహంకాళి మల్లయ్య, తప్పెట్ల వీరన్న, హుస్సేన్ నాయక్, గద్దెల కృష్ణ, వడకల సాయి చందర్, దాసరి అంబరీష పాల్గొన్నారు.

దశలవారీగా సీసీ రోడ్లు

ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలో దశల వారీగా అన్ని శివారు కాలనీలకు సీసీ రోడ్లు వేయిస్తానని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని 30వ వార్డు శ్రీనగర్ కాలనీలో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు, 13వ వార్డులో సిడిఎఫ్ ఎమ్మెల్సీ నిధులనుంచి 4.99 లక్షలతో నిర్మించిన రోడ్లకు ఎమ్మెల్యే భానోతు శంకర్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పనులు నాణ్యతగా చేయాలని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, కౌన్సిలర్ జనార్ధన్ సంబంధించిన దండవైన వెంకన్న గోగుల రాజు ఎడ్ల వేణుమాధవ్, కో ఆప్షన్ సభ్యులు అనిత, నిమ్మల శ్రీనివాస్, బత్తుల సారయ్య, కొండ బిక్షం కృష్ణ భద్రయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-పెద్దవంగర



గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ సర్కారు కృషి చేస్తుందని రాజమాన్ సింగ్ తండా సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్, వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు అన్నారు. శుక్రవారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి పంచాయతీరాజ్ ఏఈ యుగేంధర్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. గిరిజన రిజర్వేషన్లను పెంచి, గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్, నాయకులు దుంపల జమున సమ్మయ్య, ఉపసర్పంచ్ జాటోత్ హరిసింగ్, మాజీ సర్పంచ్ బిక్యా నాయక్, వార్డ్ సభ్యులు భూక్యా మంగ్యా, గుగులోత్ వీరన్న, దేవులాల్, దేవేందర్, కమలాకర్, బాలోజీ, భూక్య హుస్సేన్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర



బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్ సోదరుడు శ్రీరామ్ సంతోష్ (48) ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్ రావు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధ్యత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఈ కార్యమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్, సీనియర్ నాయ కులు ముత్తినేని శ్రీనివాస్, సలిదండి సుధాకర్, మండల అధికార ప్రతినిధి బానో త్ సోమన్న, ఉపసర్పంచ్ శ్రీరాం రాము, మండల పార్టీ ప్రచార కార్యదర్శి లింగాల రమేష్, గోపు భద్రయ్య, దుండే కృష్ణ ఉన్నారు.

అభివృద్ధి పథంలో భారత్ : సోమయ్య

నవతెలంగాణ-తొర్రూరు



ప్రజా గోస-బీజేపి భరోసా యాత్రలో బాగంగా శుక్రవారం స్థానిక రామకృష్ణ థియేటర్ ఏరియాలో శక్తి కేంద్రం ఇంఛార్జి బొమ్మనబోయిన కుమార్ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో భారత్ అభివృద్ధి చెందుతుందని, ప్రధానిప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన నాయకుడిగా ఖ్యాతి గాంచాడని, మచ్చ లేని వ్యక్తిత్వం అవినీతి రహిత సుపరిపాలన ఆయన విశిష్టత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాకనాటి ధామోధర్ రెడ్డి, తొర్రూరు అర్జున్, రూరల్ మండల అధ్యక్షులు పల్లె కుమార్, బొచ్చు సురేష్, జిల్లా నాయకులు రంగు రాములు,పూసాల శ్రీమాన్,రచ్చ కుమార్, అన్నం మధుసూదన్ రెడ్డి,పైండ్ల రాజేష్, నూకల నవీన్, హేమంత్ రెడ్డి, శివ, భషీర్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

నవతెలంగాణ-నర్మెట్ట

ఐక్యమత్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఎంపీపీ గోవర్ధన్ అన్నారు. శుక్రవారం నర్మెట్ట మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో స్పోర్ట్స్ యూత్ ఆధ్వర్యంలో నర్మెట్ట తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి తండ్రి పెద్ది సంజీవ రెడ్డి జ్ఞాపకార్థం ఉమ్మడి వరంగల్ జిల్లా సిద్దిపేట జిల్లాల 24,25,26 లో జరిగే కబడ్డి టోర్నమెంట్‌ను మచ్చు పహాడ్ క్రీడా ప్రాంగణంలో ఎంపీపీ గోవర్ధన్‌తో కలిసి జనగామ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గుజ్జ సంపత్ రెడ్డి, నర్మెట్ట జెపిటిసి శ్రీనివాస్ మద్దూరు ఎంపీపీ కృష్టారెడ్డి, మద్దూరు జెడ్పిటిసి కొండల్ రెడ్డి, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా చైర్మన్ వై.కుమార్ గౌడ్ ఒలంపిక్స్ జెండా ఆవిష్కరణ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసి క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రతీ గ్రామంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకున్నరు. తన మనవడితో కలిసి కబడ్డీ ఆడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివరాజు, నర్మెట్ట సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జములు లింగయ్య రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సురేష్, సర్పంచులు కిరణ్ స్పోర్ట్స్ యూత్ అధ్యక్షులు పరశురాములు, జి రాజశేఖర్ ఆర్ రాజశేఖర్, రమేష్ రాజు రంజిత్, క్రీడాకారులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు మాజీ ఎంపీటీసీలు, యువజన సంఘాల క్రీడాకారులు పాల్గొన్నారు.



కుక్కలు బాబోయ్ కుక్కలు..!



- ముస్సిపాలిటీ, గ్రామాల్లో స్వైర విహారం
- దాడిలో గాయపడుతున్న చిన్నారులు
- రోడ్లపైకి రావాలంటే జంకుతున్న జనం

నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రమైన తొర్రూరు మున్సిపాలిటీ పరిధితో పాటు అనేక గ్రామాల్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా సంచరిస్తుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. రోడ్లపైకి రావాలంటే జంకుతున్నారు. తొర్రూరు మున్సిపల్ పరిధిలోని 16 వార్డుల్లో, బస్టాండ్, మున్సిపల్ రోడ్డు, గాంధీ సెంటర్, కంటాయపాలెం రోడ్డు, కూరగాయల మార్కెట్ వద్ద ప్రధాన రోడ్లపై మండల పరిధిలోని అనేక గ్రామాల్లో రాత్రి పగలు లేకుండా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీనితో ప్రజలు, స్థానికులు, వాహనదారులు ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు, వృద్దులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై, మున్సిపల్ రోడ్డులో ఏర్పాటు చేసిన చికెన్, మటన్, ఫిష్ షాపులలో వాటి వ్యర్థాలను ఇష్టం వచ్చినట్లు రోడ్ల పక్కన షాపు యజమానులు పడి వేయడంతో వీధి కుక్కలు వాటిని తినడానికి రోడ్లపైకి వస్తున్నాయి.

400కు పైగా వీధి కుక్కలు...

ఒక్క తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోనే 400కు పైగా కుక్కలు ఉన్నాయి. ఇక గ్రామాల్లో పరిస్థితి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఒంటరిగా వెళ్లేందుకు భయమేస్తుందని ప్రజలు వాపోతున్నారు. రోడ్లపై వెళుతున్న కార్లు, ద్విచక్ర వాహనాల వెంట పడుతూ వారిని భయాందోళనకు గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బైకులు అదుపుతప్పిన సంఘటనలు ఉన్నాయి. గ్రామాల్లో కుక్కల అరుపులకు పిల్లలు భయపడి నిద్రపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కుక్కలు గుంపులుగా చేరి మేకలపై దాడులు చేసిన సంఘటనలు ఉన్నాయి. ఇండ్ల వద్ద పెంచుకుంటున్న నాటు కోళ్లను, కోడి పిల్లలను ఎత్తుకెళ్లి తింటున్నాయని వాపోతున్నారు. మండల పరిధిలోని 29 గ్రామాలలో అధికారిక లెక్కల ప్రకారం 935 కుక్కలు ఉన్నాయి. 2022-23 సంవత్సరం లోతొర్రూరు మున్సిపాటీతో కలిపి 29 గ్రామాలలో 2 వేల 336 కుక్కకాటుకు గురైన కేసులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోద యినాయి. జనవరి 2023 నుండి ఇప్పటివరకు 194 కేసులు నమోదు కాగా తొర్రూరు పట్టణం లోనే 42 కేసులు నమోదైనట్లు అధికారులు తెలుపుతున్నారు. రోజుకు 10 కొత్త కేసులు నమోదు అవుతున్నాయి.

పత్యేక చర్యలు తీసుకుంటున్నాము

సింగారపు కుమార్, మున్సిపల్ కమిషనర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తొర్రూరు



తొర్రూరు కేంద్రంగా ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేశాము. కుక్కలను పట్టుకునేందుకు నలుగురు సభ్యులతో టీం ఏర్పాటు చేసి వీరికి మహబూబాబాద్‌లో ప్రత్యేక శిక్షణ ఇప్పించాము. ఇప్పటివరకు 40 కుక్కలను పట్టుకొని ఆపరేషన్, ప్రత్యేక ఇంజక్షన్లు ఇప్పించాము. దీనివలన కుక్కలు కరిచే స్వభావం కోల్పోతుంది. ప్రజలు భయాందోళన చెందవద్దు. కుక్కలను పట్టుకునేందుకు చర్యలు చేపడుతున్నాము.

మందులు అందుబాటులో ఉన్నాయి...

డాక్టర్ గుండాల మురళీధర్, వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఉపాధికారి, తొర్రూరు



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటుకు అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉన్నాయి. జనవరి నుండి ఇప్పటివరకు 194 కేసులు నమోదు అయ్యాయి. కుక్క కరిచిన వ్యక్తికి నాలుగు డోసులలో మందును అందజేస్తున్నాము. భయపడాల్సిన పనిలేదు.కుక్క కాటుకు గురైన వారు వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించగలరు.

యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టండి...

మహమ్మద్ యాకూబ్, సీపీఐ (ఎం) మండల కార్యదర్శి తొరూరు



కుక్కల దాడులతో ప్రజలు బెంబేలెత్తిపోతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతిరోజు10నుండి15 మంది ప్రజలు కుక్కల దాడిలో గాయపడుతున్నారు. రోడ్డు ఎక్కాలంటే ప్రజలు జంకుతున్నారు.వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి కుక్కలదాడుల నుండి ప్రజలను కాపాడాలి. ఇందుకు మున్సిపల్, వెటర్నరీ శాఖల అధికారులు శ్రద్ధ తీసుకోవాలి.

ర్యాగింగ్ చట్టాలను అమలు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహబూబాబాద్





వరంగల్ కాకతీయ మెడికల్ (కేఎంసి)లో జూనియర్ విద్యార్థినిపై ర్యాగింగ్‌కు పాల్పడ్డ సీనియర్లను ర్యాగింగ్ నిరోధక చట్ట ప్రకారం వెంటనే అరెస్టు చేయాలని, నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలనీ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్యప్రకాష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో సూర్య ప్రకాష్ హాజరై మాట్లాడారు. కేఎంసి పిజి మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతి అనే విద్యార్థినిని వేధింపులకు గురి చేస్తూ, సీనియర్ విద్యార్థి తీవ్రమైన చిత్రహింసలకు పాల్పడ్డారని తెలిపారు. తీవ్ర మనస్థాపానికి గురైన జూనియర్ విద్యార్థిని ఆత్మహత్యయత్నం చేసిందని గుర్తు చేశారు. ఇలాంటి చర్యలకు సీనియర్ విద్యార్థులు పదేపదే పాల్పడుతున్న కనీసం ప్రిన్సిపాల్ ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కల్పించలేదని విమర్శించారు. ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులను హెచ్చరించే ప్రయత్నం కూడా చేయలేదని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరుసగా ర్యాగింగ్ ఘటనలు పెరిగిపోతున్నాయని, వరుసగా ఇది రాష్ట్రంలో మూడో ఘటన అని వివరించారు. ర్యాగింగ్ రక్కసిని ఎదుర్కొనేందుకు పక్కాగా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చట్టాలపై నిరంతరం అవగాహన సదస్సులు నిర్వహించాలని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు భూక్యా రాజేష్, లక్ష్మణ్, నవీన్, ఉపేందర్, కళ్యాణ్, నరసింహ, చంటి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్...

గార్ల : త్వరలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్ట్ జయప్రదం చేయాలని అ సంఘం డివిజన్ కార్యదర్శి సూర్య ప్రకాష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 3,4 తేదీలలో మండల,జిల్లా వ్యాప్తంగా నిర్వహించే టాలెంట్ టెస్ట్ కరపత్రాలను స్థానిక కస్తూరిభా పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి మాళోతు శాంతి కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాటాలతో ముందుకు వెళుతున్న ఎస్ఎఫ్ఐ పోరాటాలతో పాటు విద్యార్థులు చదువుల్లోనూ ముందుండాలని ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌లు నిర్వహిస్తుందని తెలిపారు. నూతన సిలబస్ ఆధారంగా రూపొందించబడిన ప్రశ్నాపత్రం వంద మార్కులతో అన్ని సబ్జెక్టులతో కలిపి మల్టీపుల్ ఛాయిస్ రూపంలో పరీక్ష ఉంటుందని, జిల్లాలో ఉన్న విద్యార్థులు అందరూ టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులుసింహాద్రి,వెంకటేష్,వంశీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ల నియంత్రణపై దృష్టి సారించాలి

ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-మహబూబాబాద్

నేరాల నియంత్రణపై ప్రత్యేక దష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అధికారులకు సూచించారు.శుక్రవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హల్‌లో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నేరాల నియంత్రణ, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, పెండింగు కేసుల గురించి చర్చించారు. పెండింగ్ కేసులను తగ్గించేందుకు అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని పేర్కొన్నారు. వ్యవస్థీకత నేరాలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసిటీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాలని, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలని, కేసుల దర్యాప్తులో అలసత్వం వహించరాదని పోలీసు అధికారులకు సూచించారు.ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఏడాదికి ఒకసారి పూర్తి హెల్త్ చెక్ అప్ చేయించుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశం లో మహబూబాబాద్ ఇంఛార్జి డిఎస్పీ రమణ బాబు, తొర్రూర్ డిఎస్పీ రఘు, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఫణిదర్, డిసిఆర్‌బి సీఐ బాలాజీ వరప్రసాద్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ రవి రాజ్, జిల్లా సిఐలు,ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి : విమల

నవతెలంగాణ-తొర్రూరు

ధరావత్ ప్రీతిని మానసికంగా హింసించిన దోషులను కఠినంగా శిక్షించాలని ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు ధరావత్ విమల డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ దారావత్ ప్రీతి గిరిజన బాలిక ఎన్నో ఉన్నత ఆశయాలతో, పట్టుదలతో మెడికల్ విద్య అభ్యసించి పేద ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో వైద్య రంగం వైపు అడుగులు వేసి ఎంజీఎంలో జూనియం గా సేవలు చేస్తున్న తరుణంలో ఒక సీనియర్ డాక్టర్ ఎన్నో విధాలుగా మానసికంగా చాలా రోజులనుంచి హింసిస్తున్న అయనపై కేఎంసి కాలేజీ అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. సమాజంలో గడిచిన కాలంలో గిరిజన బాలికల పైన ఎన్నో దాడులు జరిగాయని, యువతిని వేధించిన అధికారుల పై చార్యలు తీసుకొని తగు న్యాయం చేయాలని విమల డిమాండ్ చేశారు.

ర్యాగింగ్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

టిఎస్‌టిటిఎఫ్ కార్యదర్శి గుగులోతు రవీందర్ నాయక్, బిచ్చ నాయక్

నవతెలంగాణ-బయ్యారం

వరంగల్ కాకతీయ మెడికల్ (కేఎంసి)లో జూనియర్ విద్యార్థినిపై ర్యాగింగ్‌కు పాల్పడ్డ సీనియర్లను ర్యాగింగ్ నిరోధక చట్ట ప్రకారం వెంటనే అరెస్టు చేయాలని, అరెస్టు చేయడమే కాకుండా కారకులైన వారిని కఠినమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలనీ టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రవీందర్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిచ్చ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో రవీందర్ నాయక్ హాజరై మాట్లాడారు. కేఎంసి పిజి మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతి అనే విద్యార్థినిని వేధింపులకు గురి చేస్తూ, సీనియర్ విద్యార్థి తీవ్రమైన చిత్రహింసలకు పాల్పడ్డారని తెలిపారు.తీవ్రమనస్థాపానికి గురైన జూనియర్ విద్యార్థిని ఆత్మహత్యయత్నం చేసిందని గుర్తు చేశారు. ఇలాంటి చర్యలకు సీనియర్ విద్యార్థులు పదేపదే పాల్పడుతున్న కనీసం ప్రిన్సిపాల్ ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కల్పించలేదని విమర్శించారు. ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులను హెచ్చరించే ప్రయత్నం కూడా చేయలేదని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరుసగా ర్యాగింగ్ ఘటనలు పెరిగిపోతున్నాయని, వరుసగా ఇది రాష్ట్రంలో మూడో ఘటన అని వివరించారు. ర్యాగింగ్ రక్కసిని ఎదుర్కొనేందుకు పక్కాగా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో యుటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంకన్న, పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు.

దళితుల పాడి గేదెల పంపిణీ ఇదేనా..?

మొదటి విడుత ఇచ్చి రెండున్నరేళ్ళు - రెండో విడుతకు మోక్షమొప్పుడో - ఆందోళనలో లబ్దిదారులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా 955 మంది లబ్దిదారులను ఎంపిక చేసిన ఎస్సీ కార్పోరేషన్ అధికారులు 2021 ఆగస్టులో 562 మందికి 2 పాడి గేదెల చొప్పున అందించారు.మిగతా393 మందికి నేటికి అతీగతీ లేదు. మొదటి విడుత పాడి గేదెలను పొందిన లబ్దిదారుల్లో 98 మంది మాత్రమే రెండో విడుత లబ్దిని పొందారు. 464 మంది లబ్దిదారులు పాడి గేదెల కోసం నేటికి ఎదురు చూస్తూనే ఉన్నారు. బ్యాంకర్ల చుట్టూ, అధికారుల చుట్టూ ఇప్పటి వరకు తిరుగుతూనే ఉన్నారు. ఈ విషయమై అధికారులను సంప్రదించగా లంపీ స్కిన్ వ్యాధి వల్ల ఆలస్యమౌతోందని సెలవిచ్చారు. జిల్లా వ్యాప్తంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎస్సీ వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన పథకం నీరుగారిపోతోంది. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రెండు విడుతలుగా అందాల్సిన 4 గేదెల్లో 2 నేటికి అందలేదు. మొదటి విడుత మాత్రం 2 గేదెలను లబ్దిదారులకు అందించిన కార్పోరేషన్ అధికారులు చేతులుదులుపుకున్నారు.జనగామ జిల్లా వ్యాప్తంగా 2021 ఆగస్టు, సెప్టెంబర్ నెలలో ఎస్సీ వర్గానికి చెందిన 955 మందిని గ్రామ సభల్లో ఎంపిక చేశారు. ఇందులో మొదటి విడుతలో 562 మంది లబ్దిదారులకు 2 పాడి గేదెలను అందించారు. పాడి గేదెల కొనుగోలు కోసం లబ్దిదారులను హర్యానా రాష్ట్రం తీసుకువెళ్ళిన అధికారులు రవాణా, భోజన, వసతి ఖర్చులన్నీ లబ్దిదారుల వద్దనే వసూలు చేసిన విషయం అప్పట్లో విమర్శల పాలైంది. హర్యానా నుండి ఇక్కడరకు చేరుకునే వరకు కొన్ని సూడితో ఉన్న కొన్ని పాడిగేదెలు చనిపోగా, మరి కొన్నింటికి గర్భ విచ్చిత్తి అయ్యింది. లబ్దిదారునికి 4 పాడి గేదెలను ఈ పథకం కింద అందించాల్సి ఉంది. ఒక్కో యూనిట్‌కు 4 గేదెలకు కాను రూ.4 లక్షల రూపాయల వ్యయం. ఇందులో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రూ.2.40 వేల సబ్సిడీ కాగా రూ.1.60 వేలు ఆయా గ్రామాలను దత్తత తీసుకున్న బ్యాంకుల ద్వారా రుణం ఇచ్చినందుకు గాను బ్యాంకులు ఒక్కో లబ్దిదారుని వద్ద 60 నెలలకు 4 వేలు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నాయి. ఆ మేరకు లబ్దిదారులు నేటికి అదే విధంగా బ్యాంకులకు నెల నెల కిస్తీలు కడుతూనే ఉన్నారు. 6 నెలల తరువాత రెండో విడుత కింద మరో 2 పాడి గేదెలను సరఫరా చేస్తామని అప్పట్లో అధికారులు చెప్పారు.సంవత్సరాలు గడుతుస్తున్నా 2021 ఆగస్టులో మొదటి విడుతను పొందిన లబ్దిదారులు నెల నెల బ్యాంకులకు తమ కిస్తీలను చెల్లిస్తూనే ఉన్నారు. రెండున్నర ఏళ్ళు గడినప్పటికీ సంబంధిత అధికారులు నేటికి రెండో విడుత అందాల్సిన పాడి గేదెల ఊసే ఎత్తడం లేదు. కేవలం 98 మంది లబ్దిదారులకు మాత్రం రెండో విడుత పాడి గేదెలను అందించారు. 955 మందిని లబ్దిదారులుగా ఎంపిక చేసిన అధికారులు 562 మందికే లబ్ది చేకూర్చారు. మొగతా 393 మంది పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

లంపీ స్కిన్ వల్లనే ఆలస్యం : వెంకన్న, ఈ.డి. ఎస్సీ కార్పోరేషన్




పశవుల్లో లంపీ స్కిన్ అంటు వ్యాధి ప్రబలు తున్నందున పాడి గేదెలను ఇబ్బడంలో ఆలస్యమౌతోంది. లబ్దిదారులు తమను సంప్రదిస్తే కార్పోరేషన్ ద్వారా న్యాయం చేస్తాం. సకాలంలో బ్యాంకులకు కిస్తీలు చెల్లించిన వారికే రుణాలను అందించేందుకు ఆయా బ్యాంకులు ఆసక్తి చూపిస్తున్నాయి.

లబ్దిదారులకు న్యాయం చేయాల్సిందే : ఏదునూరి వెంకట్రాజం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, జనగామ.



జిల్లా వ్యాప్తంగా ఎస్సీ కార్పో రేషన్ ఎంపిక చేసిన 955 మంది లబ్దిదారులకు వెంటనే న్యాయం చేయాలి. అంతే కాకుండా మొదటి విడుత లబ్దిదారులకు కూడా రెండో విడుత లబ్దిని చేకూర్చి మరో 2 పాడి గేదెలను వెంటనే అందించాలి.

2 గేదెలే ఇచ్చారు..రెండో విడుత రాలేదు.. : గుర్రం ఉషయ్య,జనగామ మండలం గానుగుపహాడ్



ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన 4 పాడి గేదెల్లో రెండింటిని మాత్రమే ఇచ్చారు. మరో రెండు రావల్సి ఉంది, మూడేళ్ళుగా ఎదురు చూస్తున్నాను. నేటికి రాలేదు. బ్యాంకుకు మాత్రం కిస్తీలు కడుతూనే ఉన్నాను.

క్యాన్సర్‌ను అరికట్టవచ్చు

జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్, కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-బయ్యారం



క్యాన్సర్ మందు లేని జబ్బు కాదని కారకాలను ముందస్తుగా గుర్తిస్తే అరికట్టగలుగుతామని తీవ్రతరమైతేనే కష్టమవుతుందని ఇది ప్రతీ ఒక్కరు గుర్తించాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. క్యాన్సర్ అనేది మందులేని జబ్బు కాదని ముందస్తుగా గుర్తిస్తే తప్పనిసరిగా అరికట్టగలుగుతామని అన్నారు. హైదరాబాదు నుండి రోటరీ క్లబ్ నిర్వాహకులు డాక్టర్ అనిత కేశవరావులు ఇరువురు శిబిరం నిర్వహించడంతోపాటు క్యాంపుకు వచ్చిన రోగులకు భోజనాలు కూడా పెట్టడం అభినందనీయమన్నారు. వారి ప్రజాసేవ పట్ల అంకితభావానికి కృతజ్ఞత తెలియజేశారు. రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ కోరిక మేరకు మహబూబాబాద్ జిల్లాలోని కురవి, బయ్యారం ప్రాంతాలలో క్యాన్సర్ ఉచిత స్క్రీనింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతాలలో అత్యధిక నిరుపేద నిరక్షరాస్యత గిరిజనులు అత్యధిక సంఖ్యలో ఉన్నందున క్యాన్సర్ సంబంధిత అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున ఉచితంగా క్యాంపులు ఏర్పాటు చేసి 15000 విలువ చేసే పరీక్షలను ఉచితంగా ఆయా కుటుంబాలకు అందజేసి ఆర్థికంగా ఆదుకోవాలన్నదే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నట్లు తెలియజేశారు. ఒక్కసారి క్యాన్సర్ వచ్చిందంటే పరీక్షలు చేయించుకోవడానికి నగరానికి వెళ్లవలసి వచ్చేదని తద్వారా డబ్బు సమయం వధా అయ్యేదని ఇబ్బందులు ఎదుర్కొనే వారిని రిపోర్టులకు కూడా వెళ్లవలసి వచ్చేదని వైద్యం పొందటానికి ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. ఇన్ని విపత్కర పరిస్థితులు ఉన్న ఈ క్యాన్సర్ మహమ్మారి ని ముందస్తుగా ఎదుర్కొనేందుకు మంత్రి సహకారంతో వైద్యులు ఈ ప్రాంతానికి రావడం జరిగిందని రోగులు కూడా తమ సమస్యలను విపులంగా చెప్పుకోవాలి అన్నారు. ఈ వైద్య శిబిరానికి సహకరిస్తున్న ఆశాలకు ఏఎన్ఎం లకు కలెక్టర్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైరపర్సన్ కుమారి అంగోత్ బిందు నాయక్ మాట్లాడుతూతమ మండల పరిధి 50 కిలోమీటర్ల విస్తరణలో ఉంటుందని పట్టణానికి సుదూరంగా ఉందని కనీసం సిగ్నల్స్ కూడా సరిగా ఉండవని ప్రజలు రవాణా లేని ప్రాంతాలలో ఇబ్బందులు పడుతూ తాము సంపాదించిన డబ్బంతా రోగాలకు వెచ్చిస్తున్నారని క్యాన్సర్ వంటి ఖర్చు జబ్బులకు కుటుంబం మొత్తం నష్టపోతుందని, వైద్యులే తమ ప్రాంతానికి వచ్చి ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం వైద్యుల సేవలు మర్చిపోని వని అన్నారు. గంగారం కొత్తగూడా మండలాలలో కూడా క్యాన్సర్ స్పెలింగ్ శిబిరం ఎంత అవసరమని వైద్యాధికారులు ఆ ప్రాంతాల్లో ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. నెల రోజుల పాటు ఆశలు ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేయడం ప్రతి ఒక్కరిని ఆరోగ్యాన్ని పరీక్షించి అనారోగ్యంగా ఉన్న వారిని గుర్తించడం వారి అంకితభావానికి నిదర్శనం అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, రీజినల్ క్యాన్సిల్ సెంటర్, హైదరాబాద్ నుండి వచ్చిన వైద్యులు, సిబ్బంది కూడా ఉచితంగా శిబిరం ఏర్పాటు చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ లను నిర్వహించడమే కాక భోజనాలు పెట్టడంతో ప్రజాసేవకు అంకితమయ్యారన్నారు. శిబిరానికి వచ్చే రోగులకు ఉచిత భోజనంతో పాటు రవాణా సౌకర్యం కల్పించినట్లు తెలియజేశారు. అమెరికా వైద్యులు డాక్టర్ శివానంద్ మాట్లాడుతూ క్యాన్సర్ మూడు విధాలుగా ఉంటుందని నోటి క్యాన్సర్ గర్భ ముఖ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ గా ఉన్నాయన్నారు. గర్భముఖ క్యాన్సర్ ను ముందుగా గుర్తించవచ్చని తద్వారా తక్కువ ఖర్చుతో తగ్గించవచ్చన్నారు. క్యాన్సరు ఒకసారి వచ్చిన వారు ప్రతి మూడు సంవత్సరములకు పరీక్షలు చేయించుకోవాలన్నారు. అలాగే క్యాన్సర్ వచ్చిన వారు ఆ కుటుంబాలలో ఉంటే తప్పనిసరిగా పరీక్షలు అవసరం అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌కు ఏ విధంగా శిక్షణ పొందాలో వైద్యులు తెలియజేస్తారన్నారు. నోటి క్యాన్సరు మగ ఆడవాళ్లకు గుట్కా పొగాకు వంటి అలవాట్ల ద్వారా వస్తుందని వాటిని నిరోధించుకొని మంచి అలవాట్లు పెంపొందించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి హరీష్ రాజు, ఉపవైద్యాధికారి అంబరీష, పిఎంఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఉపసర్పంచ్ వీరబోయిన కవిత, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, డాక్టర్ రాజకుమార్, విజయ్ కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ





5

హనుమకొండ, వరంగల్

శనివారం 25 ఫిబ్రవరి 2023

ముఖ్య ఆరోగ్యఅధికారిని కలిసిన సంఘాల నాయకులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఇటీవల నూతనంగా నియామకమైన ముఖ్య ఆరోగ్యఅధికారి డాక్టర్‌రాజేష్‌ను శుక్రవారం ఆయన ఛాంబర్‌లో ప్రజాసంఘాలనాయకుల అధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి గౌతమ బుద్ధుని ప్రతిమ తో పాటు, పుష్ప గుచ్చం అందజేసీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబెడ్కర్ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ జన్ను భాస్కర్, ఆర్‌టీఐ అవగాహన సమితి అధ్యక్షులు కొంగర వరుణ్,ఆరెకటిక సంఘం నాయకులు నాంతాబాద్ రఘు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్య అధికారి డాక్టర్ క్రాంతికుమార్ అన్నారు. మండలంలోని మడిపల్లిలో శుక్రవారం పశువు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల పశువైద్య శాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సర్పంచ్ చిర్ర సుమలతవిజయ్‌కుమార్, ఎంపీటీసీ ఆకుల ఇంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం గొర్రెలు, మేకలలో నట్టల నివారణ కోసం మందును తాగించాలన్నారు. పెంపకందారుల ఆర్థికాభివృద్ధికి గొర్రెలు, మేకల పెంపకం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కందికొండ కుమార్, వీఎల్‌ఓ సురేష్, జేవీఓ శారద, నబి, పద్మ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

కల్లెడగుడిలో బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండలంలోని కల్లెడలో శ్రీకొలను వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీ రంగాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన వరికెల కిషన్‌రావు



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన తెలంగాణ బీసీ సంఘం మండల ఉపాధ్యక్షుడు బండి రఘుపతిగౌడ్ ప్రవళికల పుత్రిక రిషిక-సురేష్‌ల వివాహం కార్యక్రమానికి హాజరై నూతనవధూవరులను తెలంగాణ బీసీ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వరికెలా కిషన్‌రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల సరితారెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు లక్ష్మి, బిసి నాయకులు ఇటికాల నర్సింగరావు, సురావు బాపూరావు, ఇట్ట బోయిన రవీందర్ యాదవ్, సురావు మహేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్లీనరీకి తరలిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-పర్వతగిరి

ఛత్తీస్ గడ్-రాయ్‌పూర్‌లో శనివారం జరుగనున్న కాంగ్రెస్ పార్టీ 85వ ప్లీనరీ కి వరంగల్ నుండి నర్సంపేట ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యవర్గ సభ్యులు దొంతి మాధవ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావులు హైదరాబాద్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ ఫోర్ట్ నుండి శుక్రవారం బయలుదేరినట్లు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు తెలిపారు.

కేటీఆర్ సభలో అపశృతి



నవతెలంగాణ-శాయంపేట

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో గురువారం మంత్రి కేటీఆర్ పాల్గొన్న బహిరంగ సభలో అపశతి చోటుచేసుకుంది. సభ ముగియగానే తిరుగు ప్రయాణంలో జరిగిన తొక్కేసలాటలో మండలంలోని గట్లకానీపర్తి గ్రామపంచాయతీ రెండో వార్డు సభ్యుడు బొమ్మకంటి ఆనందం తీవ్ర గాయాలపాలయ్యాడు. అతని జిల్లా కేంద్రంలోని స్మార్ట్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో చికిత్స నిమిత్తం చేర్పించారు. వివరాల్లోకి వెళితే. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన పలు అభివద్ధి కార్యక్రమాలలో ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. సాయంత్రం అంబేద్కర్ స్టేడియంలో జరిగిన బహిరంగ సభకు మండలంలోని గట్లకానీపర్తి గ్రామం నుండి 150 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. సభ ముగియగానే కార్యకర్తలు బయటికి వస్తున్న తరుణంలో రెండో వార్డు సభ్యుడు బొమ్మ కంటి ఆనందం జన సందోహంలో చిక్కుకొని కిందపడిపోయాడు. అక్కడ జరిగిన తొక్కిసలాటలో ఎడమ వైపు ఛాతి భాగంలో మూడు పక్కటేముకలు విరిగిపోయాయి. అతనితో పాటు ఉన్న సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, కోఆప్షన్ సభ్యులు గుర్రం అశోక్ వెంటనే అతన్ని స్టార్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేర్పించారు. విషయాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డికి దష్టికి తీసుకెళ్లడంతో, వారి కుమారుడు, బిఆర్ఎస్ యువ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి సందర్శించి అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులు బొమ్మకంటి నాగరాజు, కుమార్ తెలిపారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుగా సాంబయ్య



నవతెలంగాణ-నడికూడ

మండల కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా శనిగరపు సాంబయ్య ను ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమల రామకష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రీతంకి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఇనగాల వెంకటరామిరెడ్డి, యూత్‌కాంగ్రెస్ వరంగల్‌జిల్లా అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, నడికూడ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ లకు కతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డందుకు పరకాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వెంకటరామిరెడ్డి నా కృషిని గుర్తించి ఎస్సీ సెల్ నడికూడ మండల అధ్యక్షుడిగా నియమించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఈ బాధ్యతలు ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సైనికుల పనిచేస్తామని ఇనుగాల వెంకట్రాం రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు.

వ్యక్తిగత స్వార్థం కోసమే బీజేపీకి రాజీనామా



నవతెలంగాణ-వేలేరు

తమ వ్యక్తిగత స్వార్థం కోసమే వేలేరు ఎంపీటీసీ బీజేపీకి రాజీనామా చేశారని ఆపార్టీ మండల అధ్యక్షుడు కాట్రేవుల రాజు అన్నారు. శుక్రవారం మండలం లోని ఎర్రబెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ భర్తకు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మను విమర్శించే అర్హత లేదన్నారు. నన్ను మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించినప్పటి నుండి తనపై వ్యక్తిగత క్షకగట్టి తనను రాజకీయంగా ఎదగనియకుండా చేస్తున్నారని అన్నారు. గత రెండు రోజుల క్రితం మీరు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తో కలిసి బీఆర్ ఎస్ బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించింది వాస్తవం కాదా..? అదే రోజు హన్మకొండలోని హరిత కాకతీయలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి వెళ్లింది నిజం కాదాఅని ప్రశ్నించారు. మీరు బీజేపీ పార్టీ లో ఉంటూ బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన తీరుమండల ప్రజలకు తెలుసనిఅన్నారు.ఈ సమావేశంలో అసెంబ్లీ కో కన్వీనర్ గురిజాల వీరన్న, కీర్తి సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, మాలోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతి ఆత్మహత్యా యత్నం ఘటన చాలా బాధాకరమని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ సెంట్రల్‌లో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వకుడొతు వీరన్న అధ్యక్షతన పీజీ వైద్య విద్యార్థిని ప్రీతిపై వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి, రైతుసంఘం జిల్లా కార్యదర్శి చుక్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వాసుదేవరెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జయశ్రీలు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపుల వల్లే ప్రీతి ఆత్మహత్యకు యత్నించిందని అన్నారు.

ముందస్తుగా యాజమాన్యనికి విన్నవించినా వారు పట్టుచుకోకపోవడం వల్లనే ప్రీతి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. అయితే సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ ఆరోపణలను కేఎంసీ అధికారులు, ఎంజీఎం డాక్టర్లు తోసిపుచ్చడం సరికాదన్నారు. అలాగే మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు ఉన్నా వారికి రక్షణ లేకుండా ఈ ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు. షీ టీమ్స్ పేరుకే ఉన్నాయి కానీ మహిళలు, విద్యార్థులకు అవగాహన కల్పించడంలో లోపాలు ఉన్నాయన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించడంతో పాటు సైఫ్ డాక్టర్ డిగ్రీ పట్టాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమరస్వామి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఒరుగంటి సాంబయ్య, దూడపాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

చేసేవి నాసరకం పనులు... పైగా దౌర్జన్యాలా...

కాంట్రాక్టర్ లైసెన్సు రద్దుచేసి డీఈని సస్పెండ్ చేయాలి

కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నేతల హెచ్చరిక



నవతెలంగాణ-ఆత్మకూర్

అధికార పార్టీ అండదండలతో ఇంజనీరింగ్ అధికారులతో కాంట్రాక్టర్లు కుమ్మక్కై, నాసిరకం పనులు చేస్తూన్న పనులను పరిశీలించి వార్త రాసిన జర్నలిస్టులను బెదిరిస్తారా.. అంటూ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్, గిరిజనశక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజునాయక్‌లు ఘాటుగా హెచ్చరించారు.శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్మాణం చేస్తున్న కాకతీయ కాలంనాటి కాలువ పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికార పార్టీ అండదండలతో కాంట్రా క్టర్లు ఇంజనీర్లు కుమ్మక్కై, కోట్లాది రూపాయల పనులను నాసిరకంగా చేస్తూ భారీగా బిల్లులను స్వాహా చేస్తున్నారు. వారి అవినీతిని ప్రశ్నిస్తే జర్నలిస్టులను దూషిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తారా ఖబర్దార్ కాంట్రాక్టర్లారా.. వారికి సహకరించే ఇంజనీరింగ్ అధికారులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టమని హెచ్చరించారు.

ప్రభుత్వం వెంటనే అవినీతి కాంట్రాక్టర్ రమేష్ లైసెన్సు రద్దుచేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. వారికి సహకరించిన డి.ఈ లింగారెడ్డి ని సస్పెండ్ చేయాలని జిల్లా ఉన్నతాధికారులను కోరారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయాయని వారికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. రాబోయేఎన్నికల్లో కాకతీయ యూనివర్సిటీ జేఏసీ ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గంలో తిరు గుతూ అవినీతి అక్రమాలచిట్టాను ఇంటింటికి అందచేస్తామనివారన్నారు.

ఆత్మకూరు మండలంలో ఎమ్మెల్యే అనుచరులు దాడులు, దౌర్జన్యాలతొ ప్రభుత్వ పథకాలను అంది స్తామని మహిళల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని పద్ధతి మార్చుకోకుంటే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్యే అండదండలతోటే నియోజకవర్గంలో దౌర్జన్యకాండ కొనసాగుతుందని అన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. పనులను పరిశీలించిన వారిలో టీజీవీపీస్టేట్ సెక్రటరీ మేడ రంజిత్ కుమార్, బిఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కడపాక రాజేందర్, పిడిఎస్‌యు హన్మకొండ సెక్రటరీ వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయ రాజగోపురం శిఖర ప్రతిష్ఠ

హాజరైన మంత్రి, జెడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంగెం (గీసుగొండ)

గీసుగొండ మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రాజగోపురం శిఖర ప్రతిష్ఠ మహోత్సవం త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో అంగరంగైభవంగా నిర్వహించారు.ఈ ప్రతిష్ఠామహోత్సవానికి ముఖ్యఅతిథులుగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,జెడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతి, మండలి వైస్‌చైర్మన్ బండా ప్రకాష్, స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగ శాలలో హెూమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ రాజగోపురం శిఖర ప్రతిష్ఠా వేదపండితుల సమక్షంలో చేపట్టారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని స్థానిక శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కోరగా సానుకూలంగా స్పందించి మాస్టర్ ప్లాన్ సంబంధిత అధికారులతో చేయించి ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. తప్పకుండా ఆయల అభివద్ధికి సిఎం కేసీఆర్ ని కలిసి నిధులు మంజూరు చేస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ,మండల నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

ఇంటిలో చొరబడి చోరీ... ఆభణాలు, నగదు అపహరణ

సంఘటన స్థలాన్ని సందర్శించిన ఈస్ట్ జోన్ డీసీపీ కరుణాకర్



నవతెలంగాణ-నర్సంపేట

అర్ధరాత్రి ఓ ఇంటిలో చొరబడి దొంగలు చోరీకి పాల్పడిన సంఘటన చోటుచేసుకొంది. పోలీసుల కథనం ప్రకారం..మండలంలోని లక్నెపెల్లి గ్రామంలో డోలి సరోజన అనే మహిళా ఇంట్లో గురువారం అర్ధరాత్రి సరోజన, కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో తలుపులు పగలకొట్టి చొరబడ్డారు. శబ్దం రావడంతో మేల్కొన కుటుంబ సభ్యులను కర్రలతో బెదిరించారు. సరోజన కూతురును కర్రతో కొట్టి మెడలోని బంగారు గొలుసును లాక్కున్నారు.

ఈ సంఘటనలో 7.25 తులాల బంగారం, 20 తులాల వెండిపట్టీలు, రూ.15వేల నగదును దొంగలు అపహరించినట్లు సీఐ పులి రమేష్ తెలిపారు. సం ఘటన స్థలాన్ని ఈస్ట్ జోన్ డీసీపీ కరుణాకర్, ఏసీపీ సంపత్‌రావు, పరకాల ఏసీపీ శివరామయ్య సందర్శించారు. నేర విచారణ వేగవంతంగా చేపట్టాలని పోలీసులను ఆదేశించారు.

గీత కార్మికునికి అండగా తాడి కార్పొరేషన్



నవతెలంగాణ-హసన్‌పర్తి

గీత కార్మికుడి కుటుంబానికి తాడి కార్పోరేషన్ అండగా ఉంటుందని సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ శ్రీపతి గోపిగౌడ్ అన్నారు. మండలంలోని సిద్ధాపురం గ్రామానికి చెందిన గోపగాని సాంబయ్యగౌడ్ తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డారు. బాదత కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్ జనగాం ధనలక్ష్మికిరణ్ గౌడ్‌కు ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ శ్రీపతి గోపిగౌడ్‌కు సమాచారం అందించారు. దీంతో వారు తాడి కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం ఐఏఎస్ దష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించివారికి తాడి కార్పొరేషన్ ద్వారా ఆరోగ్య ఖర్చుల నిమిత్తం కోసం రూ.15వేల చెక్కును మంజూరు చేశారు. శుక్రవారం గౌడ సంఘం నాయకులు బాధితుని ఇంటికెళ్లి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనగం ధనలక్ష్మికిరణ్‌గౌడ్, తాళ్లపల్లి రమేష్‌గౌడ్, జనగం సుదర్శన్ గౌడ్, సురేష్‌గౌడ్, బాల్నె రాజేందర్‌గౌడ్,వల్లాలరాజేందర్‌గౌడ్, కోట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలుకు వినతి



నవతెలంగాణ-హసన్‌పర్తి

స్వామినాథన్ కమిషనర్ సిఫారసుల మేరకు రైతుల పంటలకు మద్దతు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని జిల్లా రైతు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రైతులు జిల్లా కలెక్టర్‌ను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు ఇస్తున్న మద్దతు ధరలు ఏమాత్రం గిట్టుబాటు కావడంలేదని, పంటకు అయ్యే ఖర్చులు విపరీతంగా పెరిగి మద్దతు ధరలు మాత్రం ఆమేరకు పెరగడం లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. పంటల ఖర్చులు, ధరలపై సమగ్ర పరిశీలన చేసి వివిధ పంటలకు మద్దదతు ధరలను స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో రైతుసంఘాల సమాఖ్య జిల్లా కోఆర్డినేటర్, ఆదర్శ రైతు తోకల ఆదిరెడ్డి, రైతులు జయపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, రమణారెడ్డి తదితరులున్నారు.

దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం

నవతెలంగాణ-సుబేదారి

నేడు దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంనిర్వహించనున్నామని మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ హనుమకొండ జిల్లా జిల్లా సంక్షేమ అధికారి ఎం.సబిత తెలిపారు. హనుమకొండ జిల్లా వారి ఆధ్వర్యంలో 25 న నాలుగవ శనివారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో హనుమకొండలో దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలోని అధికారులు పోలీసు, విద్యాధికారి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి,జిల్లా గ్రామీణాభివృద్ధిఅధికారి, ఎంజిఎం సూపరింటెండెంట్ ,జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి, జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ,జిల్లా మైనారిటీ అధికారి, సంబంధిత జిల్లా అధికారులు అందరూ ప్రజావాణికి హాజరై దివ్యాంగుల సమస్యలపై దరఖాస్తు స్వీకరించి పరిష్కరిస్తారని తెలిపారు.

గంజాయి మత్తులో యువకుల ఘర్షణ

ఒకరిపై కత్తులతో దాడి.. తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కాజీపేట

గంజాయి మత్తులో యువకుల మధ్య ఘర్షణ జరిగి ఒకరిపై కత్తితో దాడి చేసిన సంఘటన గురువారం అర్ధరాత్రి మడికొండలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట పట్టణం మడికొండలో గురువారం అర్ధరాత్రి కొంతమంది యువకులు గంజాయి మత్తులో ఘర్షణకు పాల్పడ్డారు. అందులో యువకుడికి తీవ్ర ఒక గాయాలయ్యాయి. రాత్రి పెట్రోలింగ్ చేస్తూ అటువైపుగా వెళ్తున్న పోలీస్ సిబ్బందిని చూసి అక్కడ ఘర్షణ పడుతున్న యువకులు పారిపోయారు.ఘర్షణలో ఒక యువకుడిని వెనకాల నుండి పొడవడంతో రక్తస్రవంతో ఉన్న వ్యక్తిని పోలీసులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అక్కడే ఉన్న ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని సుందరయ్య నగర్‌లో శుక్రవారం ఓ వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మతి చెందారు. స్థానికులు, కుటుంబ సభ్యులు కథనం ప్రకారం సుందరయ్య నగర్ కు చెందిన జాగిలపు ఐలమ్మ (70) అనే వద్ధురాలికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారందరికీ వివాహాలు కాగా వేరువేరుగా ఉంటున్నారు. ఐలమ్మ ఒక్కరే సుందరయ్య నగర్ లో నివాసం ఉంటున్నది. గురువారం మధ్యాహ్నం వరకు ఇరుగు పొరుగు వారితో మాట్లాడిన ఐలమ్మ రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఒంటిపై ఉన్న నగల కోసం గుర్తుతెలియని వ్యక్తులు ఆమెను తీవ్రంగా కొట్టి నగలను దోచుకెళ్ళారు. దుండగులు చేసిన దాడిలో ఐలమ్మ మతి చెందారు. శుక్రవారం తెల్లవారుజామున ఇరుగు పొరుగువారు, కుటుంబ సభ్యులు గమనించి ఏనుమాముల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్

ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందరయ్య నగర్ లో ఇంటిలో నిద్రిస్తున్న జాగిలాపు ఐలమ్మ (70) అనే వద్ధ మహిళపై దొంగలుదాడికి పాల్పడి హత్య చేసిన సంఘటన స్థలాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి.రంగనాథ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిధిలో పరిశీలించారు. నేరం జరిగిన తీరును కమిషనర్ సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు.ఈ కేసులోని నిందితులను పట్టుకొనేందుకు ప్రత్యేకదర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు నింది తులను త్వరితగతిన పట్టుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. నేర స్థలాన్ని పరిశీలించినవారిలో ఈస్ట్ జోన్ డీసీపీ పి.కరుణాకర్, క్రైమ్ డీసీపీ మురళీధర్, పరకాల ఏసీపీ శివరామయ్య, ఏనుమాముల ఇన్స్‌స్పెక్టర్ చేరాలు, సీసీఎస్ ఇన్స్‌స్పెక్టర్ రమేష్‌తో పాటు క్లూస్ విభాగం అధికారులు, సిబ్బంది వున్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, గోపనపల్లి సర్పంచ్ పంజా మహేష్ అన్నారు. గ్రామంలో శుక్రవారం కంటివెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు మీ ఇంటికి వెలుగును ఇస్తుందన్నారు. మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నోవ్యయప్రయాసాలకు ఓర్చి కతనిశ్చయముతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. అనంతరం అవసరమైన వారికి కంటి అద్దాలు, ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, ఉప సర్పంచ్ సూరఅశోక్, ఎంపీటీసీ సూర రమేష్, పంచాయతీ కార్యదర్శి సదానందం, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడుత చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరమని, ఈ శిబిరాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ గుండెకారి రజిత శ్రీనివాస్ అన్నారు. మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆమె పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. 18 ఏళ్ల పైబడిన ప్రతిఒక్కరు కంటిపరీక్షలు నిర్వహించుకొని, ఉచిత కళ్లద్దాలు పొందాలని అన్నారు. కంటి సమస్యలను గుర్తించి శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించి కంటి ఆసుపత్రులకు రిఫర్ చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ రాయరాకుల మొగిలి, పంచాయతీ కార్యదర్శి సంధ్య, వైద్యాధికారి డాక్టర్‌సాయికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్‌శ్రీనివాస్, వార్డుసభ్యులు శంకర్‌రావు, సుధాకర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

హాజరైన వివిధ పార్టీల ప్రముఖులు, భక్తులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని ఆర్‌టీసీ కాలనీలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన శ్రీసీతాలక్ష్మణహనుమత్ సమేత శ్రీరామచంద్రస్వామి ఉత్సవ విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీసీతారాముల శాంతి కళ్యాణం ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ సాగిన ఈ కళ్యాణ వేడుకలకు వివిద పార్టీల నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కనుల విందుగా కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగు రాకేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారపల్లి రాంచంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్ రావు, దేవస్థానం మాజీ డైరెక్టర్ గౌరిశెట్టి క్రిష్ణమూర్తితో పాటు ఆర్‌టీసీ కాలనీలోని ప్రముఖులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణలో వైద్య సిబ్బంది పాత్ర కీలకం

మలేరియా స్టేట్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్‌సింగ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

సీజనల్ వ్యాధుల నివారణలో వైద్య సిబ్బంది పాత్ర కీలకమని మలేరియా స్టేట్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్‌సింగ్ అన్నారు.మండలకేంద్రంలోని సంస్కృతి విహార్ రైతు వేదిక సమావేశ మందిరంలో రెండుల పాటు నిర్వహించిన సీజనల్ వ్యాదుల నివారణపై శిక్షణ తరగతుల కార్యకమం జోనల్ మలేరియా అధికారిడాక్టర్ సునిల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సునిల్‌కుమార్, డీడీ వెంకటేశ్వర్లు, ఏడీ నాగయ్య, కన్సల్టెంట్ సైదులు మలేరియా, పైలేరియా, డెంగ్యూ చికెన్ గున్యా జేఈ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

ఈ కార్యక్రమంలో 19 జిల్లాలకు చెందిన సబ్‌యూనిట్ ఆఫీసర్లు, జోనల్ మలేరియా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రావు పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని మల్లంపల్లి గ్రామ మాజీ సర్పంచ్, ఐలమ్మ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుగులోతు దేవా నాయక్ ఇటీవలే గుండెపోటుతో మతి చెందడంతో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు మతుడి సతీమణి, పాలకుర్తి మండల మాజీ జెడ్పిటిసి గుగులోతు పార్వతి, మతుడి సోదరుడు మాజీ జెడ్పిటిసి గుగులోతు వాసు నాయక్‌ల తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. దేవా నాయక్ అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో బిక్యా నాయక్, పెద్ద తండా సర్పంచ్ గుగులోతు వాలు నాయక్, పోశాల వెంకన్న, శ్రీ పాల్ తదితరులు పాల్గొన్నారు.

దళితులను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-పాలకుర్తి

పార్లమెంటులో ఏబిసిడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకుండా కేంద్ర ప్రభుత్వం దళితులను మోసం చేస్తుందని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద కుమార్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల గౌడ కమ్యూనిటీ భవనంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి చెరిపెల్లి యాదగిరి స్వామి అధ్యక్షతన జరిగిన కుమార్ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం గత 20 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ శాంతియుతంగా పోరాటం చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న జిల్లాలోని చిల్పూర్ నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి పైత రాజశేఖర్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఇన్చార్జి ఇనుముల నరసయ్య, నాయకులు కొయ్యడ మల్లేష్, ఎడవల్లి సోమశేఖర్, జలగం నరేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నిందితున్ని కఠినంగా శిక్షించాలి కాంగ్రెస్ డిమాండ్

ఎంజీఎం ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్‌గా పనిచేస్తున్న ప్రీతిని సీనియర్లు మానసికంగా హింసించి రీతిని కొంగదీసినందున ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. నిందితున్ని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూన్యాయం జరిగేందుకు నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు రాహుల్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బిక్షపతి నాయకులు జగన్నాథం రాజు వెంకటయ్య ఉప్పలయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను పెంపొందించుకోవాలి : శైలజ

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థిలో శాస్త్రీయ విజ్ఞానాన్ని, శాస్త్రీయ వైఖరిని, సృజనాత్మకతను, అన్వేషణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిని శైలజ అన్నారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తహ కార్యక్రమాన్ని గోడపత్రికను ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. నేల ఆరోగ్య అధ్యయనం ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల మట్టి నమూనాలను సేకరించి అధ్యయనం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ జ్ఞానాన్ని, శాస్త్రీయ వైఖరిని, సృజనాత్మకతను, అన్వేషించే నైపుణ్యాలని పెంపొందించడమే ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు జె.పల్లవి, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 25 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరి తోటి విద్యార్థులకు పాఠాలు చక్కగా బోధించారు. ప్రధానోపాధ్యాయురాలుగా మెరుగు ప్రణీత, ఎంఈఓగా పల్లవి వ్యవహరించారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళి కష్ణ మాట్లాడుతూ స్వయంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెరిగే అవకాశం ఉంటుందని, వారి జీవితంలో ఎదగడానికి ఇది చాలా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరికష్ణ చారి, వెంకన్న, శ్రీనివాసచార్యులు, రత్న శేఖర్, శ్రీనివాస్, రమేష్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, ధనలక్ష్మి, యాకుబి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నట్టల మందు పంపిణీ

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట మండల కేంద్రంలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా కెసిఆర్ గారు గొల్ల కురుమలకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్, నర్మెట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చింతకింది సురేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్కలగట్టయ్య, టిఆర్ఎస్ నర్మెట్ట గ్రామ శాఖ అధ్యక్షులు నక్కల రవి,జిల్లా పశు వైద్యాధికారి ఏడి సార్ గారు మరియుపశు వైద్య డాక్టర్ నేహా గారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఖాజా మోహినిద్దీన్ నర్మెట్ట గ్రామ యాదవ సంఘం నాయకులు ముక్కెర రామస్వామి, వార్డు సభ్యులు ముక్కెర మహేందర్ నక్కల చిన్న, గట్టయ్య రాములు, రవి, సాయి, ప్రశాంత్, రాజు ఎల్లయ్య పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-బయ్యారం

కాకతీయ మెడికల్ కాలేజీలో పీజీ వైద్య విద్య అభ్యసిస్తున్న ధరావత్ ప్రీతిని ర్యాగింగ్ చేసి హింసించి ఆత్మహత్య చేసుకునేలా చేసిన మహమ్మద్ సైఫ్ ను కాలేజీ నుండి రెస్టికేట్ చేసి ఉరితీయాలని గిరిజన సంఘాల డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలో లంబాడీల ఐక్యవేదిక, గిరిజన ఉపాధ్యాయుల సంఘం సమావేశంలో ప్రీతిపై జరిగిన ర్యాగింగ్ దాడిని ముక్తకంఠంతో ఖండించడం జరిగినది. ఈ సమావేశములో సంఘానాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమములో ఐక్య వేదిక మండల అధ్యక్షులు జర్పుల శ్రీను నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు బి.రంగన్న నాయక్, రూప్లా నాయక్, రాజు నాయక్, లింగ్య నాయక్, బి.రామారావు నాయక్, రాంజీ నాయక్, గుగులోత్ రామారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సైఫ్ కు ఉరితీయాలి

కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతున్న ధరావత్ ప్రీతికి సీనియర్ స్టూడెంట్ సైఫ్ వేదింపులకు భరించలేక సూసైడ్ చేసుకొని చావు బతుకులతో పోరాడుతుందని, గిరిజన బిడ్డకు తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ గిరిజనుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం స్పందించి ధరావత్ ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని సైకోగా వ్యవహరించిన సీనియర్ డాక్టర్ సైఫ్‌కి ఉరితీయాలని సేవాలాల్ సేన బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు లక్ష్మ నాయక్, నాగ నాయక్, చిరంజీవి నాయక్, చంద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సైఫ్‌ను ఉరి తీయాలి : గిరిజన నాయకులు

పాలకుర్తి : కాకతీయ మెడికల్ కాలేజీలో చదువుచున్న ధారావత్ ప్రీతిని ర్యాగింగ్ చేసి అవమానాలకు గురిచేసిన సైఫ్ ను ఉరితీయాలని గిరిజన నాయకులు లావుడియా మల్లు నాయక్‌లావుడియా దేవేందర్‌నాయక్, బానోతు మహేందర్ నాయక్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడికల్ విద్యార్థి ప్రీతిని ర్యాగింగ్ చేసిన సైఫ్‌ను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో గల రాజీవ్‌చౌరస్తాలో గిరిజన నాయకులు నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నీళ్లను కబలి వేస్తున్న ర్యాగింగ్ సమస్యను, అరికట్టడంలో కళాశాల యాజమాన్యాల లోపమే అని ఆరోపించారు. ర్యాగింగ్ పట్ల ఈనెల 20న ప్రీతి కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రీతి ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ నిర్లక్ష్యంతో గిరిజన విద్యార్థినికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థినిలకు ఉన్నత చదువులు చదువుకోవాలని పట్టుదల ఉన్నప్పటికీ వివిధ రంగాలలో రక్షణ లేకపోవడంతో విద్యార్థినిలు చదువుకు దూరం అవుతున్నారని తెలిపారు. దీనంతటికి కారణం సరైన చట్టాలు లేకపోవడం వలన ఆడపిల్లలు వెనుకబడి పోతున్నారని తెలిపారు. పాలకులు కఠిన వైఖరిని అవలంబించవలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టి బాధితున్ని శిక్షించి ప్రీతి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ప్రీతి కుటుంబానికి న్యాయం జరగకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భీమా నాయక్, బాలాజీ నాయక్ అనిల్ నాయక్ సుమన్ నాయక్ ప్రశాంత్ నాయక్ రాజు నాయక్ ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి యు తిరుపతి అన్నారు. శుక్రవారం స్థానిక సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ బేగం అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్జి తిరుపతి మాట్లాడారు. విద్యార్థులు బాల కార్మిక, విద్యా హక్కు, రైతు సమాచార హక్కు, సోషల్ మీడియా చట్టాల గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలని అన్నారు. బాలికలను ఎలాంటి కారణం చేతనైన బాలురు టీజింగ్ చేసినట్లయితే 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ఐలోని, జనరల్ సెక్రెటరీ అశోక్, వైస్ ప్రెసిడెంట్ శ్రీను, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ రాజు, కోర్టు కానిస్టేబుల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-పెద్దవంగర

మార్చి నెలలో నిర్వహించే సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. నేటి నుంచి కొత్తవాటితో పాటుగా, రెన్యువల్‌కు సంబంధించిన 500 స్లాట్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు. వైద్యాధికారులు వారి అర్హత మేరకు పరిశీలించి సర్టిఫికెట్లు అందజేస్తారని పేర్కొన్నారు.

పీడీ యాక్ట్ కేసులో చర్లపల్లి జైలుకు నిందితులు

నవతెలంగాణ-గూడూరు

గూడూరు ఎక్సైజ్ శాఖ పరిధిలో కేసముద్రం మండలానికి చెందిన నునావత్ కిషన్, నునావత్ రాములు పై పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి చర్లపల్లి జైలుకు పంపినట్లు గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి తెలిపారు గురువారం రోజున డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, అంజన్ రావు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శ్రీ నాగేందర్ రావు ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ కిరణ్ పర్యవేక్షణలో కేసముద్రం మండలం భవాని గడ్డ తండాకు చెందిన నునావత్ కిషన్, నునావత్ రాము, వ్యక్తులకు జిల్లా కలెక్టర్, కె.శశాంక గారి ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డర్స్ ప్రకారము చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. నిందితులిద్దరూ నాటు సారాకు ఉపయోగించే నల్ల బెల్లం పట్టికలను కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుండి తెచ్చి ఇక్కడ పరిసర గ్రామాల నాటుసార తయారీదారులకు అమ్ముతూ నాటుసారా తయారీ, వాటి రవాణా చేస్తూ పలుమార్లు కేసులలో పట్టు పడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై జయశ్రీ, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య కానిస్టేబుల్ సుధాకర్, నరేష్, యుగంధర్, దేవేందర్, వెంకన్న లు పాల్గొన్నారు.

పాకాల వాగులో శవం గుర్తింపు

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలోని పాకాల వాగులో శుక్రవారం ఉదయం గుర్తుతెలియని శవం లభ్యం కావడంతో పోలీసులు డెడ్ బాడీని బయటకు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం వల్ల గుర్తింపు లభించింది వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాంతం సర్వపురానికి చెందిన ఎల్లారపు రమేష్ (35) గుర్తించినట్లు వారి కుటుంబ సభ్యులు భార్య భవాని తెలిపినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర

తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటుగా, వడ్డెకొత్తపల్లి గ్రామంలో జరిగిన ఓ వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్ రావుతో కలిసి మంత్రి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాలు అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యకర్త ధరావత్ బుజ్జమ్మ ఇంటి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఈదురు ఐలయ్య, ముత్తినేని శ్రీనివాస్, శ్రీరాం సుధీర్, ఏదునూరి శ్రీనివాస్, శ్రీనివాస్, బానోత్ సోమన్న నాయక్, బొల్లు ఊషయ్య, మల్లికార్జున చారి, దంతాలపల్లి ఉపేందర్, సైదులు పాల్గొన్నారు.

కుక్కలు కోతులు, పందుల బెడద నుంచి రక్షణ కల్పించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మేజర్ మున్సిపాలిటీగా అవతరించి జిల్లా కేంద్రంగా ఉన్నటువంటి మానుకోట పట్టణంలో పందులు కోతులు కుక్కల స్వైర విహారంతో ప్రజాజీవనం ఇబ్బందుల పాలవుతుందని తక్షణమే వాటిని నివారించి ప్రజా జీవనానికి రక్షణ కల్పించాలనిభారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాసరెడ్డి, రావుల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దేవత హేమ నాయక్ అధ్యక్షతన పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరానికి వినతి పత్రం సమర్పించారు. ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ హైదరాబాదులో కుక్కల దాడిలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారి పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. జరిగిన పొరపాటున సవరించుకునే ప్రయత్నం చేయకపోగా నగర మేయర్ బాధ్యతారహిత్యంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర రాజధానిలో జరిగిన సంఘటన తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే దినదినాభివద్ధి చెందుతున్న మానుకోటలో కూడా కుక్కలు పందులు కోతులు సైరహారం చేస్తున్నాయని వాటి నివారణమకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. నివారణ చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించి నిధులు కేటాయించి ప్రజా జీవనానికి రక్షణ కల్పించాలన్నారు. హైదరాబాదు లాంటి సంఘటనలు మళ్ళీ పునరావతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, బానోతు ప్రకాష్, గుండు సురేష్ భూక్య రాజేష్, లింగ, సురేందర్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

శునకాల శాశ్వత తరలింపుకు చర్యలు : రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో శునకాలను శాశ్వతంగా తరలించేందుకు స్థల సేకరణకు స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్‌కు లేఖ రాసినట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని జంతు జనన నియంత్రణ కేంద్రంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఏబీసీ సెంటర్‌లో కుక్కల ఆపరేషన్ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు, అలాగే వార్డులలో తిరుగుతున్న వీధి కుక్కలను ఎప్పటికప్పుడు తీసుకువచ్చి జనన నియంత్రణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. సెంటర్‌లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. పట్టణంలో వీధి కుక్కలు తిరగకుండా శాశ్వతంగా తరలించడానికి సంరక్షణ కేంద్రం ఏర్పాటు కొరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ సురేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి సిబ్బంది ఉన్నారు.

కేటీఆర్ సభకు అధిక సంఖ్యలో తరలి రావాలి : రవీందర్ రావు

నవతెలంగాణ జఫర్‌గడ్

ఈనెల 27వ తేదీన వేలేర్ లో జరుగు కేటీఆర్ పర్యటన విజయవంతం చేయాలని డి.సి.సి.బి చైర్మన్ రవీందర్ రావు.శుక్రవారం మండల కేంద్రంలో పర్యటన విజయవంతం చేయడం కోసం మండల సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్ %cs% కేటీఆర్ గారి బహిరంగ సభ జఫర్గడ్ మండల ఇంచార్జీ లిమార్నేని రవీందర్ రావు గారులి పిలుపునిచ్చారు. మాట్లాడుతూ.... మండల నుండి పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు సుమారు 2500మంది బహిరంగ సభను విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు మండల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ కేంద్రాలకు వేయింగ్ మిషన్‌లు అందజేత

నవతెలంగాణ-గార్ల

ప్రతి అంగనవాడి కేంద్రంలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పోషకాహారాన్ని అందిస్తూ వారి మానసిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సర్పంచ్ రత్నావత్ శంకర్ అన్నారు. మండలంలోని బాలాజీ తండా, నగరం అంగన్ వాడీ కేంద్రాలకు బాలాజీ తండా గ్రామ పంచాయతీ అధ్వర్యంలో వేయింగ్ మిషన్ లను శుక్రవారం అంగన్ వాడీ టిచర్‌లకు అందజేశారు.ప్రభుత్వం ఐసిడియస్ ద్వారా అందిస్తున్న పోషకాహార పదార్థాలను చిన్నారులకు, గర్భిణిలు,బాలింతలకు అందించేందుకు అంగన్ వాడీ టిచర్‌లు,సిబ్బంది కృషి చేయాలని అన్నారు.వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో అంగన్ వాడీ కేంద్రం లో చిన్నారుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రానికి వచ్చే బాలింతలు, గర్భిణిలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్, గ్రామస్థులు ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ లు బాధితులకు అప్పగింత

నవతెలంగాణ-గార్ల

మండలంలోని చిన్న బంజర గ్రామానికి చెందిన బానోత్ మోతీలాల్,గార్ల మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఇల్లమ్ ఖాన్ అనే వ్యక్తులు గతంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను బాధితులకు శుక్రవారం అందజేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు.సెల్ ఫోన్‌లు పోయాయని బాధితులు గతంలో స్దానిక పోలీసు స్టేషనులో పిర్యాదు చేయగా బాధితుడికి అందించినట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా సెల్ ఫోన్‌లు పోగొట్టుకున్నట్లయితే కొనుగోలు బిల్, ఐయంఈఐ నెంబర్‌లతో స్దానిక పోలీసు స్టేషనులో పిర్యాదు చేయాలని సూచించారు.